ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కడప
జిల్లా వార్తలు
5
బుధవారం 25 సెప్టెంబరు 2024

మాతా, శిశుమరణాలు లేని జిల్లాగా గుర్తింపు రావాలి : కలెక్టర్

కడప(కలెక్టరేట్), సెప్టెంబరు 24: ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదు.. ఏ శిశువు జన్మి స్తూ మరణించకూడదనే నినాదంతో జిల్లాలో మాత శిశు మరణాలు లేని జిల్లాగా గుర్తిం పు తెచ్చేందుకు వైద్యాధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాకాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రసూతి మరణాల విచారణ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రసూతి మరణాల రేటును జీరో శాతానికి తీసుకొచ్చేందుకు వైద్యాధికారులు, అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఒక్కరూ బాధ్యాతాయుంగా, అంకితభావంతో పని చేయాలన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో సంభవించిన ప్రసూతి మరణాలకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులను సంబంధిత వైద్యాధికారులు విచారణ నిర్వహించి కారణాలు తెలుసుకున్నారు. సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలలో వైద్యులు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన గర్భిణులు, బాలింత వివరాలను తెలుసుకోవాలన్నారు. గర్భిణిల ఆరోగ్యం పట్ల మెడికల్ ఆఫీసరు, అంగన్వాడీ సూపర్ వైజర్లు నింతరం అప్రమత్తంగా మెలగాలన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత వైద్యాధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది సమీక్షించాలన్నారు. గర్భిణులు ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణులు తీసువాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించాలన్నారు కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమమహేశ్వరకుమార్, డీసీహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, సంబంధిత వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది

● పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



నందిపల్లె గ్రామ సభలో మాట్లాడుతున్న పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, బీటెక్ రవి తదితరులు

వేంపల్లె, సెప్టెంబరు 24: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని టీడీపీ ప్రభుత్వం నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. వేంపల్లె మండలం నందిపల్లెలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డితో పాటు పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి), ఎమ్మెల్సీ బీటీ నాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. విజన్ 2047 దృష్టిలో పెట్టుకొని టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బీటెక్ రవి మాట్లాడుతూ టీడీపీ వంద రోజుల పాలనలో పలు పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. పించన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేశారు. అన్నక్యాంటీన్‌లను పునఃప్రారంభించారు. మెగా డీఎస్సీపై సంతకం పెట్టారు. డ్వాక్రా మహిళలకు రూ.10లక్షల వరకు రుణాలు ఇచ్చారని తెలిపారు. రాబోవు రోజుల్లో సూపర్ సిక్స్‌లోని ప్రతి పథకాన్ని అమలు చేసేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ సొమ్ముతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లగ్జరీ జీవితం అనుభవించారన్నారు. పులివెందులలో అభివృద్ధి అంతంతమాత్రమేనని నందిపల్లెలో కనీసం వీధి లైట్లకు బల్బులు బిగించుకునే స్థోమత లేకుండా చేశారన్నారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లను ఎంపీడీఓ దివిజ, ఇతర అధికారులతో కలిసి టీడీపీ నేతలు విడుదల చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, సర్పంచు సులోచన, మాజీ సర్పంచు వీరలింగేశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వాటిస్ దిస్ బాస్



కార్పొరేషన్ సమావేశంలో అనధికార హోదాలో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి

కడప, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పొలిట్ బ్యూరోసభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి. ఆయనకు స్టేట్‌లోనూ, జిల్లాలోనూ పార్టీలోనూ కీలక వ్యక్తి. అంటే టీడీపీ అంటేనే సిద్ధాంతాలను రాజ్యాంగాన్ని పాటించే పార్టీ. అందుకే ఆ కార్యకర్తలు క్రమశిక్షణ గల సైన్యం.ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా కూడా పార్టీ కేడరు చెక్కు చెదరలేదు. అలాంటి గొప్ప పార్టీ అది. అయితే టీడీపీ జిల్లా బాస్ ఆర్.శ్రీనివాసరెడ్డి కార్పొరేషన్ అధికారులతో అనధికార హోదాలో మీటింగ్‌లో పాల్గొనడం పెద్దచర్చనీయాంశంగా మారింది. కార్పొరేషన్‌లో జరిగే మీటింగ్‌కు ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే పాల్గొనవచ్చు. అభివృద్ధి పనుల కోసం ప్రణాళికలు రూపొందిస్తూ సమీక్షించవచ్చు. అయితే మంగళవారం సాయంత్రం కమిషనరు ఛాంబరులో ఎమ్మెల్యే మాధవీ నిర్వహించిన సమావేశానికి శ్రీనివాసరెడ్డి హాజరు కావడం, సమావేశంలో సమీక్షించడం చూసి వాటిస్ దిస్ బాస్ అంటూ అధికార యంత్రాంగమే అవాక్కవుతుంది. నిన్నటిదాకా కార్పొరేషన్‌లో వైసీపీ పెత్తనంపై దుమ్ముదుమారం రేపారు. ఇప్పుడు సేమ్‌టు సేమ్‌గా వాసు అండ్ కో చూసి వాటిస్ దిస్ బాస్ అంటున్నారు. వైసీపీ హయాంలో జవసత్వాలు ఉడిగిన వ్యవస్థను కాపాడేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా స్థానికసంస్థలకు మంచి రోజులు వస్తున్నాయి. అయితే ఇప్పుడు ఇలాంటి మిస్టేకే చంద్రబాబు ఆశయానికి తూట్లు పొడిచారంటారు.

తిరుమల లడ్డు విచారణలో మన ఎస్పీ

కడప, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): అఖిలాండ కోటి బ్రహ్మాండనాయక శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిధిలోని లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నట్లు ల్యాబ్‌లో బయటపడడంతో దానిపై చంద్రబాబు సర్కారు సీరియస్ అయింది. నెయ్యి సరఫరాలో గుట్టురట్టు చేసేందుకు సిట్‌ను ఏర్పాటు చేసింది. ఇందులో వైజాగ్ డీఐజీ, గుంటూరు డీఎస్పీ తిరుపాల్‌రెడ్డితో పాటు మన కడప ఎస్పీ హర్షవర్ధన్‌రాజును సిట్ బృందంలో నియమించారు. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. లడ్డు తయారీలో జంతువుల కొవ్వుతో కలవడం కలకలం రేపింది. ప్రపంచ వ్యాంగా సంచలనం రేగింది., ప్రభుత్వం సిట్‌ను నియమించింది. మన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు విధి నిర్వహణలో డేర్‌అండ్ డాషింగ్‌గా పేరుంది. సిట్‌లో గుంటూరు, వైజాగ్‌రేంజ్ డీఎస్పీలతో కడప ఎస్పీతో పాటు సుమారు 11 మంది అధికారులు ఉన్నారు. వీరిలో మన హర్షవర్ధన్ రాజే ఎస్పీ స్థాయి అధికారి.

నామినేటెడ్ పదవుల్లో ఇద్దరితోనే సరి

● ఆశావహుల ఆశలపై ఆవిరి

కడప, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులపై జిల్లాలో ఎంతో మంది ఆశలు పెట్టుకుని ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ ఊపిరిగా పనిచేస్తున్నారు. నిన్న జరిగిన ఎన్నికల్లో పలువురు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఆశపడ్డారు. అయితే సర్వేలు ఇతర సమీక్షల కారణంగా టికెట్ రాలేదు. పార్టీ కోసం కష్టపడ్డ వారందరికీ నామినేటెడ్ పదవుల్లో న్యాయం చేస్తామంటూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్‌లు హామీలిస్తూ వచ్చారు. జిల్లాలో పలువురు ఆశ పెట్టుకుని ఉన్నారు. అయితే తొలివిడతలో ఇద్దరికి మాత్రమే ఛాన్స్ వచ్చింది. ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టరుగా ప్రొద్దుటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే బత్తల పుల్లయ్యను ఎంపిక చేశారు. అలాగే బీజేపీకి చెందిన బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

అట్లూరు రైతు భరోసా కేంద్రం పరిధిలో వైసీపీ నాయకుని ఇంటి వద్ద ఉన్న ట్రాక్టరు రోటోవేటర్



చిలమకూరులో ఇప్పటికీ డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం పేరుతోనే..



భరోసా.. ఉత్తుత్తిదే..

● పేరుకే రైతు భరోసా కేంద్రాలు
● రైతులకు ఒరిగిందేమీ లేదు..
● వైసీపీ నేతలకు మాత్రం భరోసానే..
● రూ.45.10 కోట్లతో రైతులకు ట్రాక్టర్లు, ఇతర యంత్రాలు
● 40 శాతం సబ్సిడీతో అందజేత
● వీటిని రైతుల పేరిట వైసీపీ నేతలు తీసుకున్న వైనం
● ఇదీ వైసీపీ ఆర్‌బీకే కేంద్రాల పనితీరు

ఆంధ్రజ్యోతి విజిట్

(కడప-ఆంధ్రజ్యోతి): మాది రైతు ప్రభుత్వం... రైతు సంక్షేమం కోసం పాటుపడు తున్నాం... రైతు శ్రేయస్సే వైసీపీ ధ్యేయం.. అంటూ జగన్ పాలనలో అధినేత మొదలుకుని అందరూ జబ్బలు చరుచుకునేవారు. పంటల పెట్టుబడి కోసం ఏడాదికి విడతల వారీగా రూ.7500 ఇచ్చేయడం, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో ఇక రైతుల దశే తిరిగిపోయిం దంటూ గొప్పలు చెప్పుకున్నారు. వాస్తవ పెట్టుబడికి, జగన్ ఇచ్చిన రూ.7500కు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉంది. ఇక రైతు భరోసా కేంద్రాల (జగన్ హయాంలో ఆర్‌బీకేలు)తో వ్యవసాయ స్వరూపమే మారిపోయిందంటూ డబ్బాలు కొట్టుకున్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు అందు బాటులో ఉండడంతో పాటు చీడపీడల గురించి వ్యవసాయాధికారులు సలహాలు, సూచ నలు ఇస్తారంటూ చెప్పుకొచ్చారు. పండిన పంటను రబీ సీజన్‌లోనే అమ్ముకోవచ్చంటూ గొప్పలు చెప్పారు. ఇక 40 శాతం సబ్సిడీతో రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు ట్రాక్టర్లు, రోటోవేటర్లు, స్ప్రేయర్లు, ఇతర వ్యవసాయ పరికాలను అందిస్తున్నామని.. ఇక రైతులకు పెట్టుబడి భారం తగ్గిందంటూ చెప్పుకున్నారు. అయితే అప్పుడు జగన్ చెప్పిన మాటలకు, అమలులో వాస్తవ పరిస్థితి చూస్తే.. సొంత డబ్బా తప్ప సేవా కేంద్రాలతో రైతులకు ఒరిగిందేమీ లేదని అర్థమైంది.

జిల్లాలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, అక్కడున్న పనిముట్ల వినియోగంపై తెలుసుకునేందుకు ఆంధ్రజ్యోతి మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో విజిట్ నిర్వహించింది. అయితే సొంత భవనాలనే తప్ప వాటి ద్వారా రైతులకు అందే సేవలు మాత్రం నామమాత్రమే. కూటమి ప్రభుత్వం డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం పేరును రైతు సేవా కేంద్రంగా మార్పు చేసింది. అయితే ఇప్పటికీ భవనాలకు రైతు భరోసా కేంద్రంగా(ఆర్‌బీకే)నే ఉండడం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే అధికార యంత్రాంగం చంద్రబాబు సర్కారును చాలా లైట్‌గా తీసుకున్నట్లు స్పష్టమవుతుంది. ఇక రూ.45.10 కోట్లు వ్యయంతో ట్రాక్టర్లు, రోటా వేటర్లు, స్ప్రేయర్లు ఇతర పరికరాలను అందించారు. ఇందులో 40శాతం సబ్సిడీ అంటే సుమారు 16 కోట్ల రూపా యలు సబ్సిడీ ఇచ్చింది. అయితే రైతు సేవా కేంద్రాల వద్ద ఉండాల్సిన ఈ యంత్రాలన్నీ వైసీపీ నేతల ఇళ్లల్లో ఉండడం గమనార్హం. ఇక జనం సొమ్ము వైసీపీ పాలైందన్నమాట.

జిల్లాలో 432 రైతు సేవా కేంద్రాలున్నాయి. వీటిని జగన్ హయాంలో ప్రారంభించారు. వీటి ద్వారా రైతులకు ఎరువులు, పురుగుమందులు, పంట తెగుళ్లలో సల హాలు, సూచనలు, పంటల సస్యరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధిక దిగుబడికి మెలకువలు ఇవ్వాల్సి ఉంది. 2014-19 చంద్రబాబు హయాంలో రైతులకే నేరుగా సబ్సిడీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు అందించేవారు. అయితే జగన్ హయాంలో రైతులకు ఉచితంగా ఇచ్చే స్కీంలను రద్దు చేశారు. కేంద్రాల వారీగా 15 మంది రైతులతో ఓ గ్రూపు ఏర్పాటు చేసి.. గ్రూపుల వారీగా యంత్రాలు ఇచ్చారు. అటు యూనిట్ కాస్ట్‌లో 40 శాతం సబ్సిడీ ఇచ్చేది. అంటే రైతులకు అవసరమైన ట్రాక్టర్లు, రోటావేటర్లు, ఇతర పనిముట్లను గ్రూపులకు ఇచ్చేవారు. అవసనరమైన రైతులు వాటిని తీసుకెళ్లి అద్దెచెల్లించి విని యోగిం చుకోవాల్సి ఉంది. పని పూర్తయ్యాక వాటిని మళ్లీ తిరిగి సేవా కేంద్రాల్లోనే ఉంచాల్సి ఉంది.

వైసీపీ నేతల ఇళ్లలో...

రైతుసేవా కేంద్రాలు (జగన్ హయాంలో ఆర్‌బీకేలు) ద్వారా అందుతున్న సేవలపై ఆంధ్ర జ్యోతి బృందం విజిట్ నిర్వహించింది. కేంద్రానికి వెళ్లి అక్కడ అందుతున్న సేవలతో పాటు యంత్రాలను ఇతర వాటిని పరిశీలించగా.. కొన్ని కేంద్రాల్లో మాత్రమే ఎరువులు నిల్వ ఉన్నాయి. పురుగుమందులు కనిపించలేదు. జగన్ హయాంలో సబ్సిడీతో ఇచ్చిన ట్రాక్టర్లు, ఇతర యంత్ర పరికరాలు ఆర్‌బీకే కేంద్రాలలో ఉండాల్సి వుంది. అయితే వాటి జాడ ఎక్కడే కానీ లేదు. వైసీపీ నేత ఇళ్లల్లో ఉన్నట్లు చెబుతున్నారు. రైతు భరోసా యంత్రాలు ఎక్క డంటే.. కొందరు అధికారులు ఓ నవ్వు నవ్వి.. అవి వైసీపీ హయాంలో వచ్చాయి. అవన్నీ ఆ పార్టీ కార్యకర్తలకే.. మరీ మీరు అంటూ సెటైర్ వేయడం గమనార్హం.

● అట్లూరు మండలంలోని తంబళ్లగొంది రైతు సేవా కేంద్రానికి అప్పటి వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా సోనాలిక ట్రాక్టరు ట్రాలీ, మందు పిచికారి చేసే స్ప్రేయర్లు మంజూరయ్యాయి. దీని యూనిట్‌కాస్ట్ రూ.9,34,850 కాగా.. సబ్సిడీ రూ.3,45,943. వాస్తవంగా ఈ యంత్రాలు రైతు సేవాకేంద్రాల్లో ఉండాలి. అవసరమైన రైతులు ఉపయోగించుకోవాలి. అయితే సబ్సిడీతో కూడిన వీటిని వైసీపీ నేత తమ ఇంట్లో ఉంచుకుని సొంత పొలాలకు ఉపయోగించుకుంటున్నారు. ఒక్క రైతుకు కూడా అద్దెకు ఇవ్వలేదంటారు. రైతులు అడిగినా కూడా ఇది మాదంటుండడంతతో ఆయనను రైతులు అడిగే సాహసం చేయలేదు. అట్లూరు మండలంలోనే ఏడు సేవా కేంద్రాలుంటే ఐదు కేంద్రాల్లో ట్రాక్టర్లు తీసుకున్నారు. ఇక్కడ మొత్తం రూ.53.65 కోట్ల లక్ష్యంతో యూనిట్ కేటాయించారు. ఇందులో రూ.18.43 లక్షలు సబ్సిడీ. అయితే వైసీపీ నేతలు రైతుల పేరిట ట్రాక్టర్లు ఇతర యంత్ర పరికరాలన్నీ తీసుకుని సొంతంగా వాడుకుంటున్నారు.

● గోపవరం మండలంలో ఆరు రైతు సేవా కేంద్రాలుంటే ఐదు ట్రాక్టర్లు, పది రోటవేట ర్లకు ఐదు రకాల పనిముట్లు ఇచ్చారు. ఇవన్నీ కూడా వైసీపీ నేతల ఇళ్లల్లో ఉన్నాయి. బేతాయపల్లె సేవా కేంద్రంలో ఎరువులు, పురుగుమందులు లేవు. రైతులు అడిగితే కావాలంటే ఇస్తామని చెప్పుకొచ్చారు.

● బద్వేలులో 9 రైతు సేవా కేంద్రాలుంటే ఏడింటికి ట్రాక్టర్లు మంజూరయ్యాయి. అయితే ఒక్కచోట కూడా కేంద్రాల్లో యంత్రాలు లేవు.

● ప్రొద్దుటూరు మండలంలో 17 రైతు సేవా కేంద్రాలున్నాయి. చెన్నంరాజుపల్లె, చౌదూరు, కొత్తపల్లె, ఉప్పరపల్లె గ్రామాల్లో సొంత భవనాలు లేవు. ఇక్కడ అద్దెభవనాల్లో కొనసాగు తున్నాయి. ప్రతి భరోసా కేంద్రంలో రూ.15లక్షలు విలువ చేసే ట్రాక్టర్లు ఇతర వ్యవసాయ పనిముట్లు తీసుకున్నారు. అయితే ఏ ఒక్కటి కూడా రైతు సేంద్రాల్లో లేవు. అన్నీ వైసీపీ నేతల ఇళ్లల్లో ఉన్నాయి. ప్రొద్దుటూరు మండలంలోని దొరసానిపల్లెలో వైసీపీ నేత పునరుద్రారెడ్డి ఇంటి వద్ద ఖాళీస్థలంలో సబ్సిడీతో తీసుకున్న ట్రాక్టరు ఉంచారు.

● బ్రహ్మంగారిమఠం మండలంలో 14 రైతు సేవా కేంద్రాలు ఉండగా.. 7 చోట్ల అద్దెభవ నాలు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మూడు ట్రాక్టర్లు మంజూరు కాగా అవి వైసీపీ నేతల ఇళ్లల్లో ఉన్నాయి. సోమిరెడ్డిపల్లె రైతు సేవా కేంద్రానికి అద్దె చెల్లించక పోవడంతో దానికి యజమానులు తాళం వేశారు. నరసన్నపల్లె రైతు భరోసా కేంద్రానికి ఇన్‌చార్జ్ లేకపోవడంతో తాళం వేశారు.

● పోరుమామిళ్ల మండలంలో 19 రైతు సేవా కేంద్రాలుండగా పది ట్రాక్టర్లు, ఒక డ్రోజరు ఇచ్చారు. అవి వైసీపీ నేతల ఇళ్లల్లో ఉన్నాయి.

● జమ్మలమడుగు మండలంలోని మోరగుడిలో రైతు భరోసా కేంద్రానికి తాళం వేశారు. రైతులు రాకపోవడంతో తాళం వేసినట్లు చెప్పుకొచ్చారు.

జగన్ హయాంలో పేరు కోసమే రైతు భరోసా కేంద్రాలు ఉపయోగించుకున్నారు. రైతులకు సబ్సిడీ ఇచ్చే యంత్రాలకు మంగళం పలికారు. రైతు భరోసా అంటూ ఆర్‌బీకేల పేరిట ఫోజులు ఇచ్చారు. ఆ కేంద్రాల్లో అవసరమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులో ఉంచాల్సి ఉంది. అయితే రైతులు ముందుగానే కేంద్రాల్లో డబ్బులు చెల్లి స్తేనే అవసరమైన వాటిని అందించేవారు. దీంతో అసలు ఆ ఉద్దేశ్యమే దెబ్బతింది. ఇక కూటమి ప్రభుత్వం అయినా.. రైతులకు ఉపయోగపడేలా రైతు సేవా కేంద్రాలుగా మారు స్తారో లేదో చూడాల్సి ఉంది.



పులివెందుల మండలం ఆర్.తుమ్మలపల్లెలో ఓ ఇంటి వద్ద ఉన్న విత్తన గొర్రు

వైసీపీలో కలవరం

● తిరుమల లడ్డు వివాదంతో డిఫెన్స్‌లోకి...
● కీలక నేతలు జనసేనలోకి వెళ్లడం..
● చంద్రబాబు ప్రభుత్వంపై జనాల్లో సానుకూలతతో
● సైకిలెక్కేందుకు సిద్ధమవుతున్న కడప కార్పొరేటర్లు



(కడప-ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్ సొంత జిల్లా వైసీపీలో కలవరం పుడుతోంది. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల ఏడుకొండలవాడి లడ్డూ ప్రసాదంలో లడ్డు తయారీలో జంతువుల కొవ్వు, చేప ఆయిల్‌ను వినియోగించినట్లు ఆరోపణలు రావడంతో కలకలం రేగింది. దీనిపై దేశ వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. తిరుమలకు కడప జిల్లాకు అవినాభావ సంబంధం ఉంది. తిరుమల తొలిగడప దేవునికడప. తిరుమల వెళ్లేవారు తొలిగడప లక్ష్మి వెంకటేశ్వరున్ని దర్శింకుంటారు. వెంకటేశ్వరుడి దర్శనార్థం పెద్ద సంఖ్యలో జిల్లా నుంచి వెళుతుంటారు. తిరుమల ప్రసాదాన్ని మహా ప్రసాదంగా భావిస్తారు. అలాంటి లడ్డూ కల్తీ కావడం హిందువుల మనోభావాలను దెబ్బతీసింది. ఇప్పటికే పలువురు నిరసన వ్యక్తం చేశారు. తిరుమల వ్యవహారం మా కొంప ముంచుతుందని వైసీపీ క్యాడర్‌లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే జగన్ క్రిష్టియన్ మతానికి చెందినవారు. సతీమణితో కలిసి తిరుమలకు వెళ్లరు. ఇది బాగా జనాల్లో ఉంది. ఈ సమయంలో కల్తీ వ్యవహారం బయటకి రావడంతో వైసీపీ పూర్తి డిఫెన్స్‌లో పడిపోయింది. జగన్ సొంత జిల్లా అయినప్పటికీ వ్యతిరేకంగా నిరసన గళం విప్పారు. ఈ వ్యవహారం నుంచి తేరుకోకముందే వైసీపీ నుంచి కొందరు నేతలు సైకిలెక్కేందుకు సిద్ధమవుతుండడంతో ఆ పార్టీ కలవరపాటుకు గురవుతోంది.

కార్పొరేటర్ల జంప్..

కార్పొరేషన్‌లో 50 మంది కార్పొరేటర్లు ఉంటే టీడీపీకి ఒకరు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎన్నికల సమయంలో కొందరు కార్పొరేటర్లు టీడీపీలోకి వచ్చేందుకు ప్రయత్నించారు. అయితే అప్పట్లో వారిని ఎంపీ అవినాష్‌రెడ్డి ఇతర నేతలు బుజ్జగించి సైకిలెక్కకుం డా అడ్డుకున్నారు. అయితే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పొంది కేవలం 11 సీట్లకే పరిమితం కావడం ఆ పార్టీ శ్రేణులను నిరాశకు గురిచేసింది. ఈ నేపథ్యంలో 25వ డివిజనుకు చెందిన వైసీపీ కార్పొరేటరు సూర్యనారాయణ, మాజీ కార్పొరేటరు ఉషారాణి, మరికొంత మంది వైసీపీ నేతలు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవీ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మరికొంత మంది కార్పొరేటర్లు టీడీపీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు. ఎన్నికలప్పుడు కొందరు కార్పొరేటర్లు ఇన్‌డైరెక్టరుగా టీడీపీకి సహకారం అందించారంటారు. అలాంటి వారు ఇప్పుడు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. మైనార్టీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు సైకిలు ఎక్కేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు.

గేట్లు తెరిస్తే.. ఖాళీనే

కార్పొరేటర్లను టీడీపీలో చేర్చుకునేందుకు తొలుత శ్రీనివాసరెడ్డి సముఖంగా లేరని చెబుతారు. అయితే ఇప్పటికే ప్రొద్దుటూరులో పలువురు కౌన్సిలర్లు టీడీపీ గూటికి చేరారు. ఇక కార్పొరేషన్‌లో ఏమైనా అభివృద్ధి పనులు చేయాలన్నా... తీర్మానం చేయాలన్నా.. టీడీపీ వాయిస్ వినిపించాలన్నా సభ్యులు అవసరం. దీంతో పలువురు కార్పొరేటర్లను చేర్చుకోవాలని టీడీపీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తుంది. గేట్లు ఎత్తితే చాలామంది సైకిలు ఎక్కేసి మేయరు సీటుకే ముప్పు ఏర్పడే పరిస్థితి రావచ్చంటున్నారు. వైసీపీ పరిస్థితి మిగతా జిల్లాల్లో ఎలా ఉన్నా సొంత జిల్లాలో మళ్లీ తిరిగి పుంజుకుంటుందని ఇప్పటిదాకా కొందరు భావించేవారు. అయితే తిరుమల కల్తీ లడ్డు వివాదం, కీలక వైసీపీ నేతలే జనసేనలోకి వెళ్లడం, చంద్రబాబు ప్రభుత్వంపై జనాల్లో సానుకూలత ఉండడం చూసి.. ఇక్కడ ఉండ దం కన్నా జంప్ కావడమే మేలని కొందరు భావిస్తున్నట్లు చెబుతున్నారు. మరి.. ఎంత మంది కార్పొరేటర్లు సైకిలు ఎక్కుతారో చూద్దాం.

డిప్యూటీ తహశీల్లార్లు, ఆర్ఐల బదిలీలు

కడప(కలెక్టరేట్), సెప్టెంబరు 24: సాధారణ బదిలీల్లో భాగంగా రెవన్యూశాఖలో డిప్యూ టీ తహశీల్దార్లు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు 167 మందిని బదిలీలు చేస్తూ కలెక్టర్ లోతేటి శివశంకర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశా రు. జిల్లా వ్యాప్తంగా 59 మంది డిప్యూటీ తహశీల్దార్లకు మండలాలు కేటాయించారు. మరో 83 మంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను బదిలీలు చేశారు. మరో 25 మంది రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లకు కూడా మండలాలు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్వర్వులు జారీ చేశారు.

పులివెందుల తహసీల్దారు కార్యాలయంలో ప్రక్షాళన

పులివెందులటౌన్, సెప్టెంబరు 24: పులివెందుల తహసీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న మొత్తం సిబ్బందిని బదిలీ వేటు వేసి ప్రక్షాళన చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దారు నజీర్ అహ్మద్ మినహా మిగిలిన సిబ్బందిని జిల్లా కలెక్టరు బదిలీ వేటు వేశారు. ఈ మధ్యకాలంలో వైసీపీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని టీడీపీ నాయకులు నుంచి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తహసీల్దారు మినహా పులివెందుల రెవెన్యూ కార్యాలయంలో గతం నుంచి పనిచేస్తున్న మిగిలిన సిబ్బందిపై కలెక్టరు బదిలీ వేటువేశారు. దీంతో పులివెందుల రెవెన్యూ కార్యాలయం పూర్తిగా ప్రక్షాళన చేసినట్లు అయింది.

డీటీసీ మీరాప్రసాద్ బదిలీ

సికెదిన్నె, సెప్టెంబరు 24: కడప డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) మీరా ప్రసాద్ విజయవాడకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీకాకుళం నుంచి చంద్రశేఖర్‌రెడ్డి కడపకు రానున్నారు. మీరాప్రసాద్ మంగళవారం కడప నుంచి రిలీవ్ అయి వెళుతుండడంతో కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని రవాణాశాఖ అధికారులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

దేవదాయ అసిస్టెంట్ కమిషనర్‌గా మల్లికార్జున బాధ్యతలు

కడప(కల్చరల్), సెప్టెంబరు 24: దేవదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా మల్లికార్జున ప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం డిప్యుటేషన్‌పై దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్‌బాలాజీని కేవలం బ్రహ్మంగారి మఠం కార్యనిర్వాహణాధికారిగా నియమించారు. అంతేకాకుండా ప్రొద్దుటూరు అగస్త్యేశ్వరస్వామి, గీతాశ్రమం ఈఓగా డిప్యూటేషన్‌పై వున్న శంకర్‌బాలాజీ స్థానంలో రామచంద్రాచార్యులును ఈఓగా నియమించారు.

రైతు భరోసా కేంద్రాల్లో అందని సేవలు

ఆంధ్రజ్యోతి విజిట్

కడప (ఎర్రముక్కపల్లె), సెప్టెంబరు 24 : రైతుల కోసమే రైతు భరోసాకేంద్రాలు ఏర్పాటు చేశాం. విత్తనాలు, ఎరువులు, రసాయనాలు, యంత్ర పరికరాలు, క్రిమిసంహారక మందులు సైతం అందిస్తాం. అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంచుతాం. అని గత వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా చెప్పుకొచ్చింది. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. విత్తనాలు ఉంటే ఎరువులు ఉండవు, ఎరువులుంటే విత్తనాలు ఉండని పరిస్థితి. రైతు భరోసా కేంద్రాల సేవలపై రైతులు పెదవి విరుస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో సేవలు అందడం లేదు. దీనిపై ఆంధ్రజ్యోతి మంగళవారం ఆర్బీకేల విజిట్ నిర్వహించింది. కమలాపురం నియోజకవర్గ పరిధిలో 56 రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వ్యవసాయశాఖ సహాయ సంచాలకులకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించింది. రైతులకు అవసరమైన సాగు సలహాలు, సూచనలు, సేవా కేంద్రం ద్వారా అందించాలని సూచించింది. కానీ సాగుపరమైన సలహాలు, సూచనల మాట దేవుడెరుగు.. విత్తనాలు రాయితీ విషయంలో నిబంధనలు రైతులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఆర్బీకేలకు వెళితే ఒకటి ఉంటే మరొకటి ఉండని పరిస్థితి.



చిన్నచెప్పలిలో రైతు ఇంటి వద్ద ఉన్న యంత్రాలు

చెన్నూరు ఆర్‌బీకే షట్టరు తెరవక పోవడంతో త్రుప్పు పట్టిన దృశ్యం

యంత్ర సేవా పథకానికి సంబంధించిన వ్యవసాయ యంత్ర పరికరాలు వివిధ రాజకీయ పార్టీల నేతల ఇళ్ల ఉద్ద ఉంటాయి. ప్రభుత్వం రైతుల కోసం అందించే యంత్రపరికరాలు రైతులకు అందని ద్రాక్షలా మిగిలాయి. రైతుభరోసా కేంద్రాల వల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని రైతులు పెదవి విరుస్తున్నారు. కనీసం కూటమి ప్రభుత్వంలో అయినా తమకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందించాలని రైతులు కోరుతున్నారు.

చెన్నూరు మండలంలో... చెన్నూరు మండల పరిధిలో 9 రైతు భరోసా కేంద్రాలున్నాయి. వీటిలో ఒక భరోసా కేంద్ర భవన నిర్మాణానికి పిల్లర్లు వేసి వదిలేశారు. అలాగే మరో రైతు భరోసా కేంద్రానికి వెళ్లాలంటే సరిగా దారి లేదు. దీంతో రైతు భరోసా కేంద్రం కట్టినప్పటి నుంచి ఒక్కసారి కూడా తెరుచుకోలేని పరిస్థితి. దీంతో భరోసా కేంద్రం షట్టర్లు త్రుప్పు పట్టాయి. అలాగే ఉప్పరపల్లె ఆర్‌బీసీ సొంత భవనం పూర్తి కాకపోవడంతో బాడుగ గదిలోనే ఉంటోంది.

పెండ్లిమర్రిలో... పెండ్లిమర్రి మండలంలో 16 రైతుభరోసా కేంద్రాలున్నాయి. చీమల పెంట, వెల్లటూరు, పాత సంగటిపల్లె గ్రామల్లో అద్దె భవనాల్లోనే ఆర్‌బీకేలు కొనసాగిస్తున్నారు.

వల్లూరులో... వల్లూరు మండల పరిధిలో 9 రైతు భరోసా కేంద్రాలున్నాయి. అయితే గతంలో యంత్ర సేవా పథకం ద్వారా ఇచ్చిన ట్రాక్టర్లను వైసీపీ నాయకులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

సీకేదిన్నెలో... పది రైతు భరోసా కేంద్రాలున్నాయి. అందులో ప్రస్తుతం ఎరువులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. పురుగుమందులు లేవు. గత ప్రభుత్వం ఇచ్చిన వ్యవసాయ పనిముట్లు వైసీపీ నాయకులు వారి సొంత అవసరాలు, బాడుగలకు వినియోగించుకుంటున్నారు.

కమలాపురం మండలంలో...

కమలాపురం మండల పరిధిలో 12 ఆర్‌బీకేలు ఉన్నాయి. అయితే యూరియా కొరత అధికంగా ఉంది. రైతులకు గత ప్రభుత్వం యంత్ర సేవా పథకం కింద ఇచ్చిన పరికరాలు చిన్నచెప్పలి గ్రామంలో ఒక రైతు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ కేంద్రం ద్వారా మేలు లేదని రైతులు తెలిపారు.

ఆర్బీకేలలో అన్నదాతకు మొక్కుబడి సేవలు

పులివెందుల, సెప్టెంబరు 24: రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే)లు రైతులకు సేవలందించడంలో అల్లంత దూరంలో ఉన్నాయి. దీనిపై ఆంధ్రజ్యోతి మంగళవారం ఆర్బీకేల విజిట్ నిర్వహించింది. ఒకటి లేదా రెండు రకాల రసాయనిక ఎరువులు మినహా అక్కడ ఏమీ లేవు. ప్రభుత్వం అందించిన ట్రాక్టర్, పనిముట్లు కేవలం ఒకరిద్దరికి మాత్రమే ఉపయోగకరంగా నిలిచాయి. ఆర్బీకే ఆధ్వర్యంలో ఉండాల్సిన ఈ ట్రాక్టర్లు గ్రామాల్లో చోటామోటా నాయకులు, వారి అనుచరుల ఇళ్ల వద్ద ఉన్నాయి. వివరాల్లోకెళితే... పులివెందుల మండలం రాగిమానుపల్లె ఆర్బీకేను విజిట్ చేయగా అక్కడ ఒక గదిలో రెండు రసాయనిక ఎరువుల బస్తాలు దర్శనమిచ్చాయి. ఆర్బీకే సిబ్బంది ఒకరుఉన్నారు. రైతులకు ఇక్కడ ఏయే సేవలు అందిస్తున్నారని ప్రశ్నిస్తే ఇ-క్రాప్ చేస్తున్నామని, రైతులకు ఎరువులను అందిస్తున్నామని తెలిపారు. ఆర్బీకేలో ఉండాల్సిన ట్రాక్టర్ ఎక్కడ అని ప్రశ్నిస్తే రైతు సంఘాల వద్ద ఉందన్నారు. కానీ అది చోటామోటా నాయకుల ఇళ్ల వద్ద ఉన్నట్లు సమాచారం. అలాగే లింగాల మండలం విషయానికొస్తే ఇప్పట్ల ఆర్బీకే కేంద్రాన్ని విజిట్ చేయగా అక్కడ రెండు రకాల సాయనిక ఎరువు కొంత మేరకు మాత్రమే ఉంది. రైతులకు ఏమి సేవలు అందిస్తున్నారంటే ఇ-క్రాప్, ఎరువుల పంపిణీ చేస్తున్నామని సెలవిచ్చారు. కానీ అక్కడ ట్రాక్టర్ కనిపించలేదు. అలాగే వేముల ఆర్బీకేని పరిశీలిస్తే అక్కడ ఓ గదిలో రసాయనిక ఎరువులకు సంబంధించి మూడు రకాల ఎరువులు ఉన్నాయి. ఆర్బీకేల వద్దకు రైతులు ఎవరు రాలేదు. ప్రస్తుతం ఇ-క్రాప్ చేసేందుకు అక్కడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ వెళ్లినట్లు అక్కడ వారు సమాధానమిచ్చారు. అక్కడ కూడా ఎరువు బస్తాలు మినహా విత్తనాలు గాని, పురుగుమందులు గాని అక్కడ లేకపోవడం గమనార్హం. తొండూరు మండల విషయానికొస్తే తొండూరు ఆర్బీకేలో రెండు రకాల రసాయనిక ఎరువులు తక్కువ మొత్తంలో నిల్వచేశారు. ఇక్కడ కూడా ఇ-క్రాప్ చేసేందుకు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ ఫీల్డ్‌కు వెళ్లారన్నారు. బయట మార్కెట్‌లో ఏ స్థాయిలో రసాయనిక ఎరువుల ధరలు ఉన్నాయో అదే ధరలు ఆర్బీకేల్లో కూడా ఉన్నాయి. ఇక్కడ ట్రాక్టర్ అందించినప్పటికీ రైతులు అందరూ వినియోగించుకునేలా లేదు. చక్రాయపేట ఆర్బీకేను విజిట్‌చేయగా అక్కడ రెండు రకాల రసాయనిక ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయి. ఇవి మినహా ప్రభుత్వం నుంచి ఏమీ రాలేదని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ సమాధానమిచ్చారు. పురుగు మందులుగాని, విత్తనాలు గాని లేవు. ఆయా సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాన్ని రైతులు అడిగితే తెప్పిచ్చి ఇస్తామని అక్కడ వారు వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు. వేంపల్లె మండలంలోని ఆర్బీకేలో విచారించగా రెండు రకాల రసాయనిక ఎరువులు మాత్రమే ఉంచారు. రసాయనిక ఎరువులకు సంబంధించి బహిరంగ మార్కెట్‌లో ఏ ధర ఉందో ఇక్కడ కూడా అదే ధరకు విక్రయిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కారణంగా రైతులు ఆర్బీకేలకు రావడం లేదని రైతులే బహిరంగంగా చెబుతున్నారు. ఆంధ్రజ్యోతి విజిట్ చేసే సమయంలో ఆర్బీకే వద్ద ఏ ఒక్క రైతు కూడా లేకపోవడం గమనార్హం. వీరపునాయునిపల్లె ఆర్బీకేలో రెండు రకాల రసాయనిక ఎరువులు మాత్రం అందుబాటులో ఉన్నాయి. సింహాద్రిపురం ఆర్బీకేలో రసాయనిక ఎరువులు పది బస్తాలు మాత్రమే ఉంచారు. రైతులు అడిగితే తెప్పించి ఇస్తామన్నారు. రైతులకు ఎప్పుడు ఏది అవసరం అవుతుందో ముందు చూపుగా వాటిని ఆర్బీకేకు తెప్పించుకోవడం ఎలా సాధ్యమవుతుందో అది ఆర్బీకేకే తెలియాలి. ముందస్తుగా కొనితెచ్చుకోవడం రైతులకు ఆర్థికభారమే అవుతుంది. అన్నిరకాల ఎరువులు, పురుగు మందులు ఆర్బీకేల్లో ఉంటే రైతులు వాటిని వినియోగించుకునేందుకు ముందుకొస్తారు. కానీ ఎప్పుడు పురుగు మందులు అవసరం అవుతాయో రైతు ఎలా గ్రహిస్తాడని రైతులే బహిరంగంగా ఆర్బీకేలపై విమర్శిస్తున్నారు.



పులివెందుల మండలం ఆర్.తుమ్మలపల్లెలో ఓ ఇంటి వద్ద ఉన్న స్ప్రేయర్ ట్యాంక్

టీడీపీ నేతలకు సన్మానం

వేంపల్లె, సెప్టెంబరు 24: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటిసారి వేంపల్లెకు వచ్చిన ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డిని వేంపల్లె తమ్ముళ్లు ఘనంగా సత్కరించారు. వేంపల్లె సర్కిల్‌లో టీడీపీ మైనార్టీ సెల్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, చక్రాయపేట నాయకులు ఎల్‌బీఆర్ భాస్కర్ రెడ్డి తదితరులు, శ్రీనివాసరెడ్డి, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్‌రవికి పూలమాల వేసి సత్కరించారు.

'ఈ పాలన ప్రజలకు ఆనందమే'

చెన్నూరు, సెప్టెంబరు 24 : కూటమి వందరోజుల పాలన ప్రజలకు ఆనందం వెల్లివిరుస్తోందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ అన్నారు. రామనపల్లెలో మంగళవారం సర్పంచ్ దీపం స్వప్నిక ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

పట్టుదలతో చదువుకోవాలి

వేంపల్లె, సెప్టెంబరు 24: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వేంపల్లె సీఐ సురేష్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram finance ltd Proddatur branch issues the following notice to the general public. My client intend to grant loan to **Sri Shaik Mastan Valli** S/o Sri Shaik Khasim Sab residing at Dno:-5/11 Modameeda Palli Patha Kadapa YSR kadapa dist by mortgage. As such if anyone has any claims ,objections charges or mortgages sale agreements , court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the regard. **SCHEDULE OF THE PROPERTIES** :Kadapa Dt. Kamalapuram Sub-dt, Kamalapuram Mdl. Vacant Site Situated At Sy No:1159/2, Ward No-15 fahilman Colony Near Dno-15/291 Kamalapuram Village Field an Extent of Ac 0.3.95 Cents or 191.38 Sq Yards with in the following **Boundaries :** EAST: 15 FEET RASTHA, WEST : PLOT NO-22, NORTH : 20 WIDE RASTHA, SOUTH : PLOT NO-30 ON THE NAME OF SHAIK MABU SHAREEF

G. PARAMESWARA KUMAR
ADVOCATE, PRODDATUR

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd. Kadapa-I branch issues the following notice to the general public. My client intend to grant loan to **Shaik Sabia Begum** W/o S. Mansoor Basha, resident at D.no: 6/261, K.M.H. Street, Kadapa City, YSR Kadapa District by mortgaging the below schedule mentioned property as security by way of equitable mortgage. As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the ragard. **SCHEDULE OF THE PROPERTY** : Kadapa Dt. Kadapa Urban Sub-Dt. Kadapa Municipal Corporation, Ward No.9, Saipeta to Ac. 0.02 cents and 920 square links or 1413.8 square yards in Plot No.4 located in sy.no. 420 of Guduru Village fields **BOUNDARIES** : EAST : Site in Plot No.3, WEST: Road, NORTH: Site in Plot No.7, SOUTH: D.No. 9/94 after that sites of Masthan Bee and K. Fakruddin Bee

Yours faithfully
SHIAK KHAJA MOHIDDIN
M.A. M.Phil. BL., Advocate & Notary

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd. Kadapa-I branch issues the following notice to the general public. My client intend to grant loan to **Smt. Yallampalli Gousiya** W/o Y. Mahaboob Basha, resident at D.no: 5/87, Bayanapalle, Chennur Mandal, YSR Kadapa District by mortgaging the below schedule mentioned property as security by way of equitable mortgage. As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 5 days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the ragard. **SCHEDULE OF THE PROPERTY** : Kadapa Dt. Kadapa Rural Sub-Dt. Chennur Mandal, Bayanapalle @ Kondapeta Grama Panchayat to an extent of Ac. 0.01 cent and 773 square links of 85.83 square yards of site, located in sy.no. 203/1, 203/3, 203/4, 204/1, 204/2 of Bayanapalle @ Kondapeta Village fields. **BOUNDARIES** : EAST : 16.5 feet width rastha, WEST: Site of Bibijan and Syed Raja, NORTH: Site of Chandammagari Gouselazam, SOUTH: Site of Pedaballe Lokeswar Reddy

Yours faithfully
SHIAK KHAJA MOHIDDIN
M.A. M.Phil. BL., Advocate & Notary

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd. Kadapa-I branch issues the following notice to the general public. My client intend to grant loan to **Sri Thippiripati Devadath** S/o T. Sikhamani, resident at D.no: 1/1699, Yerramukkapalle, Kadapa City, YSR Kadapa Dt. by mortgaging the below schedule mentioned property as security by way of equitable mortgage. As such if anyone has any claims, objections charges or mortgages sale agreements, court attachments court disputes etc, shall be informed to the address mentioned below in within 7 days from the date of this notice ,other wise matter objections will not bind on my client not bind on my client in the ragard. **SCHEDULE OF THE PROPERTY** : Kadapa Dt. Kadapa Urban Sub-Dt. Kadapa City, within Kadapa Municipal Corporation, Corporation Ward No. 43, Prakash Nagar an extent of Ac. 0.05 cents or 242 square yards of site, located in sy.no. 898/3 and 907/1 of Chinnachowk village fields in that house with old D.No. 8/2-2-1 and Corporation D.No. 43/2-2-1 **BOUNDARIES** : EAST : House in Plot No.161, WEST: Road, NORTH: House No.8/2-3 in Plot No.132, SOUTH: Site in Plot No. 130

Yours faithfully
SHIAK KHAJA MOHIDDIN
M.A. M.Phil. BL., Advocate & Notary

సలహాలు, సూచనలకే 'పొలం పిలుస్తోంది'

వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 24: రైతులకు వ్యవసాయాధికారుల, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలుమరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టిందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి తెలిపారు. మండలంలోని అలిదెన గ్రామంలో జరుగుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.

సాగు ఖర్చు తగ్గించి ఆదాయం పెంచుకుందాం

కమలాపురం రూరల్, సెప్టెంబరు 24 :పంట సాగు వ్యయం తగ్గించి ఆదాయం పెంచుకుందాం అని ఏడీఏ నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మీరాపురం, పుట్లంపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏఓ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

వేంపల్లె, సెప్టెంబరు 24: రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్న సద్వినియోగం చేసుకోవాలని ఏఓ రాజజేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలోని బక్కన్నగారిపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

వల్లూరు మండలంలో పొలం పిలుస్తోంది

వల్లూరు, సెప్టెంబరు 24 : బాలుగారిపల్లె, ఇసుకపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. బాలుగారిపల్లెలో ఏఓ డి.సాయిజ్యోతి పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉద్దేశ్యాన్ని వివరించారు.

చక్రాయపేటలో... మండలంలోని సురభి గ్రామ పరిధిలోని పాయలోపల్లెలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పొలాలను, పశుసంపదను పరిశీలించారు. వెటర్నరీ అసిస్టెంట్ మధుసూదన్, సేంద్రియ వ్యవసాయ సిబ్బంది ఈశ్వరమ్మ, ఉద్యాన సహాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది' ద్వారా రైతులకు మేలు

కడప రూరల్, సెప్టెంబర్ 24 : 'పొలం పిలుస్తోంది' ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఏఓ సురేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అలన్‌ఖాన్‌పల్లె, దానపల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానం రైతులకు అందాలి

చెన్నూరు, సెప్టెంబరు 24: రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందినపుడు అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ శ్రీదేవి అన్నారు. మండలంలోని రామనపల్లి, రాచినాయపల్లె గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది.

సీకేదిన్నెలో...రైతులు తమ పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించి దిగుబడులు పెంచుకోవాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రమణారెడ్డి తెలిపారు. రసూల్‌పల్లి, చింతకొమ్మదిన్నె గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

జాతీయ సేవ దేశ సమైక్యతకు శక్తివంతమైన సాధనం: జేఎన్టీయూ ప్రిన్సిపాల్

పులివెందుల రూరల్, సెప్టెంబరు 24: జాతీయ సేవ దేశ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదని పులివెందుల జేఎన్టీయూ ప్రిన్సిపాల్ అరుణకాంతి, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం జేఎన్టీయూలో జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారిని శేష మహేశ్వరమ్మ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్య సాధనకు అమూల్యమైన సలహాలు ఇవ్వాలి : కలెక్టర్

కడప(కలెక్టరేట్), సెప్టెంబరు 24: స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్య సాధన కోసం రాష్ట్ర ప్రభు త్వంతో పాటు జిల్లా యంత్రాంగం సమర్థవంతమైన ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ అమూల్యమైన సలహాలు, సూచనలు చేయాలని కలెక్టర్ లోతేటి శివశంకర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. స్వర్ణాంధ్ర.ఏపీ.జీవోవి.ఇన్/సజెషన్స్ అన్న లింకును స్కాన్ చేసి మీ అమూల్యమైన ఫీడ్ బ్యాక్ అందివ్వాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

భూముల రక్షణకే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు: బీటెక్ రవి



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి

పులివెందుల టౌన్, సెప్టెంబరు 24 : ప్రజల భూములు రక్షణ కోసమే అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశామని పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవీంద్రరెడ్డి (బీటెక్ రవి) తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నగరిగుట్టలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మళ్లీ సీఎం అయి ఉంటే ప్రజల భూములు మాయమై ఉండేవన్నారు. రైతులకు అన్యాయం జరగకుండా ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు చేసి రైతులకు రక్షణ కల్పించారన్నారు. సీఎం చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వంద రోజుల్లోనే గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను కూటమి సహకారంతో చేసి చూపిస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనరు రాముడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి, మల్లగారి భాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, వెంకట్రామిరెడ్డి, ఉన్నతి క్రిష్ణారెడ్డి, నాగరాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర సాధన దిశగా ప్రభుత్వం అడుగులు: ఎమ్మెల్యే



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి

వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 24: స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. మండలంలోని అలిదెన గ్రామంలో మంగళవారం టీడీపీ మండల కన్వీనర్ బైరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, అలిదెన సర్పంచు పెద్ద ఓబులేసు అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి నాయకత్వంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ అభివృద్ధి కోసం సమగ్ర కసరత్తు చేపట్టిందన్నారు. టీడీపీ మండల కన్వీనర్ బైరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, అలిదెన సర్పంచు పెద్ద ఓబులేసు, జేడీఏ నాగేశ్వరరావు, ఏడీఏ నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి,మండల టీడీపీ రైతు సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీఓ రమణారెడ్డి, ఏఓ శ్యామ్‌బాబు, సైంటిస్ట్ మాధవి పాల్గొన్నారు.

దేవుడి స్థలాన్ని కాపాడండి

వేంపల్లె, సెప్టెంబరు 24: వేంపల్లెలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కోట్లాది రూపాయలు విలువ చేసే వృషభాచలేశ్వరస్వామి దేవస్థాన స్థలం ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వేంపల్లె దేవస్థాన ఈఓ విశ్వనాథరెడ్డితో కలిసి కబ్జాకు గురైన స్థలాన్ని బీజేపీ నేతలు పరిశీలించారు. 416 సర్వేనెంబర్‌లో 70సెంట్లు దేవస్థానందేనని రాజకీయ ఒత్తిళ్లతో ఆక్రమణలోఉన్న స్థలాన్ని స్వాధీనపరచుకోకుండా ఇప్పటి వరకు నిర్లక్ష్యం చేశారన్నారు. ఇప్పటికైన దేవస్థాన ఆస్తిని కాపాడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, దొంతుసుమన్, దశరథ, జనసేననాయకులు మల్లికార్జున, దేవ తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలపై విచారణ వేగవంతం

పులివెందుల టౌన్, సెప్టెంబరు 24: పట్టణంలో జరిగిన వరుస దొంగనాల కేసు విచారణలో భాగంగా డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టణంలో ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. మంగళవారం అర్బన్ స్టేషన్‌లో పది మంది పాత నేరుస్తులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వివిధ పనులు చేసుకునే దాదాపు 70 మందిని పట్టుకుని వచ్చి విచారించారు. అర్ధరాత్రి అనుమానంగా తిరిగే వారిని సీసీ కెమెరాల్లో గుర్తించి దొంగతనాల్లో వారి పాత్రపై విచారించారు.

ఎవరూ అనవసరంగా రాత్రి పూట పట్టణంలో సంచరించకూడదని, ఒకవేళ అత్యవసరమైతే గుర్తింపు పత్రాలు వెంటబెట్టుకోవాలని డీఎస్పీ సూచిం చారు. సరైన పత్రాలు లేని వారికి ఇళ్లు బాడుగకు ఇవ్వడం, వసతి కల్పించడం, పనిలో పెట్టుకోరాదన్నారు. పట్టణంలో జరిగిన దొంగతనం కేసులో కొంత పురోగతి సాధించామని త్వరలో దొంగలను పట్టుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ రూరల్ సీఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్టు: పులివెందులలో దోపిడీకి పాల్పడుతున్న దొంగల ముఠా ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసినట్లు సీఐ జీవన్ గంగానాథ్‌బాబు తెలిపారు. మంగళవారం స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఇటీవల జరుగుతున్న దొంగతనాల్లో భాగంగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరు పట్టణంలో సూపర్‌మార్కెట్, గుజిరీ షాపులో వారు రూ.33,800 దొంగలించినట్లు తెలిపారు. పులివెందులలో పూర్తిస్థాయిలో దొంగతనాలు అరికట్టేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

విజయదుర్గమ్మ సన్నిధిలో రాహుకాల పూజలు



విజయదుర్గాదేవి ఆలయంలో రాహుకాల పూజలు చేస్తున్న భక్తులు (ఇన్‌సెట్) విజయదుర్గాదేవి అమ్మవారు)

కడప (కల్చరల్), సెప్టెంబరు 24: కడప విజయదుర్గమ్మ సన్నిధిలో మంగళవారం రాహుకేతు పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నవగ్రహాలు విజయదుర్గాదేవి ఆధీనంలో ఉంటాయని, కావున నవగ్రహాలకు పూజ చేయడం వల్ల అమ్మవారి సంపూర్ణ అనుగ్రహంతో పాటు ఆ నవగ్రహ అనుగ్రహం లభిస్తుందని, దోషాలన్నీ తొలగిపోతాయని భక్తులు తెలిపారు. సాయంత్రం 3 నుంచి 4.30 వరకు రాహుకాల పూజలు చేశారు.

ఎన్ఎస్ఎస్ ద్వారా మరిన్ని కార్యక్రమలు చేయాలి

వేంపల్లె, సెప్టెంబరు 24: ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సామాజిక దృక్పథంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్త పిలుపునిచ్చారు. వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో మంగళవారం ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్‌లోని వలంటీర్లతో, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు.

ప్రజలకు మంచి చేసేదే మన ప్రభుత్వం

వేముల, సెప్టెంబరు 24: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ కలిగి నాయకుడని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నల్లచెరువుపల్లె ఆగ్రమంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్ట రఘునాథ్‌రెడ్డితో పాల్గొన్నారు.

జనసేన ఆర్థిక సాయం



సాయం అందిస్తున్న తుంగా రమణయ్య తదితరులు

కడప (సెవెన్‌రోడ్స్), సెప్టెంబరు 24 : జనసేన పార్టీ కడప నాయకుడు తుంగా రమణయ్య బాధితులకు ఆర్థిక సాయం అందించారు. కడప నగరంలో మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి శంకరాపురం, కొండాయపల్లె, అశోక్‌నగ్ ప్రాంతాల్లో కొన్ని ఇళ్లల్లోకి వర్షం నీరు చేరింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తుంగా రమణయ్య ఆయా ప్రాంతాలను సందర్శించి బాధితులకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో చిన్నబాబు పాల్గొన్నారు.

వీఎన్‌పల్లెలో కీలక నాయకుడు పార్టీకి రాజీనామా



నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి

వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 24: వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన సతీమణి రాజేశ్వరమ్మ (జడ్పీటీసీ) కూడా రాజీనామా చేశారు. మంగళవారం అయ్యవారిపల్లెలోని తన ఫామ్ హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని విషయాల్లో విఫలమైన జగన్ వెంట ఉండలేక పార్టీని వీడుతున్నట్లు ఆయన చెప్పారు.

మండలంలో వైసీపీకి షాక్

వైసీపీలో కీలకంగా ఉన్న నేతలు రాజీనామా చేయడంతో పాయసంపల్లె ఎంపీటీసీ రామాంజనేయరెడ్డి, కీర్తిపల్లె వైసీపీ నాయకులు ఆర్వీ రామిరెడ్డి, ఎరమలపల్లె మాజీ సర్పంచు వైసీ శేఖర్‌రెడ్డి, నగాలపల్లె మహేశ్వర్ రెడ్డి, ఎన్‌వీ రమణారెడ్డి వైసీపీకి సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఖాళీలను భర్తీ చేయాలి

కడప (నాగరాజుపేట), సెప్టెంబరు 24: జిల్లా వ్యాప్తంగా తహసీల్దారు కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న అటెండరు, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్, డ్రైవరు, కంప్యూటర్ ఆపరేటరు పోస్టులను అర్హులైన వీఆర్‌ఏలతో భర్తీ చేయాలని ఏపీ వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ధైర్యం, వీఆర్ఏల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షుడు కోడూరు పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో జేసీని వీఆర్‌ఏల సంఘం నేతలు కలిసి సమస్యలపై వినతి పత్రం అందించారు.

వర్షం నీరు లేకుండా చర్యలు తీసుకోవాలి

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 24 : కడప కార్పోరేషన్ పరిధిలో ఎక్కడా కూడా వర్షం నీరు నిలబడకుడా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనరు వైవో నందన్ సూచించారు. మంగళవారం కడప నగరంలో వర్షం నీరు నిలిచినప్రాంతాలను పరిశీలించారు. ప్రధానంగా హోమియోపతికళాశాల రోడ్డులో నిలిచి ఉన్న వర్షం నీటిని ఆయన పరిశీలించి నిలబడడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

దసరా ఉత్సవాలను విజయవంతం చేయండి

కడప (కల్చరల్), సెప్టెంబరు 24: దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని కామకోటి కళాంబదేవి సోమ సుందరేశ్వరస్వామి (బాలాజీ) దేవస్థానం ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి చంద్రమౌళి శర్మ మంగళవారం విలేకరులతో పేర్కొన్నారు. వచ్చే అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు.

రామనపల్లె అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

చెన్నూరు, సెప్టెంబరు 24 : పోయిన ఎన్నికల్లో రామనపల్లె పంచాయతీలో టీడీపీకి మంచి మెజార్టీ తీసుకువచ్చారని, అందుకే ఈ పంచాయతీపై ప్రత్యేక దృష్టిసారించి కోటి రూపాయల నిధులు మంజూరు చే యించామని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి గ్రామంలో గ్రామ దేవత సీతాలమ్మదే విజయంత్యుత్సవానికి హాజరైన ఆయన అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ప్రజలతో మాట్లాడారు.

పౌష్టికాహార లోపంతో ఇద్దరు చిన్నారులు మృతి



చిన్నారులను పరిశీలిస్తున్న వైద్యసిబ్బంది

సిద్దవటం, సెప్టెంబరు 24: పౌష్టికాహారం లోపంతో నీరసించి ఇద్దరు చిన్నారులు చనిపోయినట్లు వైద్య సిబ్బంది తెలిపారని కుటుంబీకులు తెలిపారు. ఇటీవల కొందరు సంచార జీవనం సాగించేవారు బొగ్గుడివారిపల్లె పంచాయతీ నిర్మలగిరి కాలనీ (కడప - రేణిగుంట జాతీయ రహదారి పక్కన) పూరిగుడిసె ఏర్పాటు చేసుకున్నారు. గత రాత్రి నుంచి ఇద్దరికీ అధిక జ్వరం వస్తోందని ఇంట్లో ఉన్న పెద్దమ్మాయి సమీప గ్రామస్థులకు తెలపడంతో గ్రామస్థులు అందించిన సమాచా రంతో బొగ్గుడివారిపల్లె సచివాలయ ఆరోగ్య కార్యకర్త ఆశావర్కర్, 104 వైద్యసిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించగా బాలికలు అప్పటికే మరణించి ఉన్నారు. శరీరం పైన ఎలాంటి గాయాలు లేవని ఇద్దరూ పౌష్టికాహారం లోపంతో నీరసించడంతో, ఆరోగ్యం చెడిపోయి చనిపోయినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కాగా వీరు వచ్చేసమయానికి తల్లిదండ్రులు ప్లాస్టిక్ వస్తువులు సమకూర్చుకోవడానికి, భిక్షాటన కోసం మాధవరం గ్రామంలోకి వెళ్లినట్లు సమాచారం. సంబంధిత ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్, వైద్యసిబ్బంది ఆ ప్రాంతంలో విజిట్ చేసి బాధితులకు హెల్త్ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. చుట్టుపక్కల ప్రజలకు రక్తపూతల నమూనాలు సేకరించి ఆ ప్రాంతంలో విజిట్ చేయాలని ఆ ప్రాంతీయులు వైద్య సిబ్బందిని కోరారు.

హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ శిక్ష

ఆస్తి కోసం తండ్రిని హత్య చేసిన కొడుకు కోడలు

తొమ్మిదేళ్ల కిందటి కేసులో తీర్పు వెల్లడి

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 24: ఆస్తి కోసం తొమ్మిదేళ్ల కిందట తండ్రిని హత్య చేసిన కేసులో నిందితులు ముద్దం శెట్టి శివప్రసాద్, మైలారం జగన్నాథ్ (కోడలుతమ్ముడు) కోడలు సుప్రజకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఒక్కొక్కరికి రూ.4 లక్షల వంతున జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సెకండ్ ఏడీజే కోర్టు తీర్పు నిచ్చింది. వివరాల్లోకి వెళితే... ముద్దం శెట్టి వెంకట సుబ్బయ్య కడపలో లక్ష్మీభవన్ హోటల్ నిర్వహిస్తుండే వాడు. ఈయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె వున్నారు. పెద్ద కొడుకు నాగరాజుకు సుప్రజతో వివాహమైంది. నాగరాజు ఇంటి సమస్యలతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆతరువాత హోటల్ నిర్వహణను వెంకటసుబ్బయ్య కోడలు సుప్రజకు అప్పగించారు. సుప్రజ హోటల్‌లో పనిచేసే మరొకరితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు గ్రహించిన వెంకటసుబ్బయ్య కోడలు సుప్రజను హైద్రబాదులో వుంటున్న తన రెండో కుమారుడు శివప్రసాద్ వద్దకు పంపాడు. అక్కడా మరిది శివప్రసాద్ సుప్రజ వివాహేతర సంబంధం నెరిపింది. అప్పటికే హైదరాబాదులో ఉంటున్న వెంకట సుబ్బయ్య కుమార్తె రాజేశ్వరి తన అన్న వదిన విషయమై సుప్రజను తీవ్రంగా మందలించింది. తండ్రి వెంకటసుబ్బయ్యకు విషయం తెలిపింది, తరువాతి పరిణామాలతో కోడలు సుప్రజల 6ఎకరాల పొలాన్ని తన వాటా ఆస్తిని పంచి ఇవ్వాలని మామ వెంకటసుబ్బయ్యను కోరింది. మరిది శివప్రాద్, తమ్ముడు జగన్నాథ్‌తో కలిసి మామను చంపాలని నిర్ణయించుకున్నారు. 2014 డిసెంబరు 12న ముదిరెడ్డిపల్లె పొలాల్లో వున్న వెంకటసుబ్బయ్యను ఆయన గెస్ట్ హౌస్‌లోనే వేటకొడవళ్లతో నరికి చంపారు. తోటమాలి జి మహేష్ ఫిర్యాదు మేరకు మైదుకూరు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. ఈకేసులో కోర్టు శిక్ష విధించింది. ఇందుకు మైదుకూరు అర్బన్ సీఐ సయ్యద్ హషం కోర్టు కానిస్టేబుల్ నాగరాజు కానిస్టేబుల్ రాజశేఖర్ కృషి చేసినట్లు తెలిపారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు సిబ్బందిని ఎస్పీ హర్ష వర్ధన్ రాజు అభినందించారు.

కారు, ఆటో ఢీ - ఇద్దరు మృతి

కమలాపురం రూరల్, సెప్టెంబరు 24: భైరవేశ్వర స్వామి గుడి వద్ద కారు, ఆటో ఢీకొనడంతో ఆటో డ్రైవరు షేక్ హసన్ (35) అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ఉన్న మరో వ్యక్తి ప్రతాప్‌రెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కడప నుంచి ఎర్రగుంట్ల వైపు కడ్డీలు వేసుకుని ఆటో వెళుతోంది. ఎర్రగుంట్ల నుంచి కడప వైపు వస్తున్న కారు పందిళ్లపల్లె భైరవేశ్వర స్వామి గుడి వద్ద ఆటోను ఢీకొంది. ఆటో డ్రైవరు అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న ప్రతాప్‌రెడ్డి, దాసరి రవి, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడిన ప్రతాప్‌రెడ్డిని ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. రవి కమలాపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఏఎస్ఐ వెంకటరమణ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కడప రిమ్స్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు....

వల్లూరు, సెప్టెంబరు 24: కడప - తాడిపత్రి ఈత చెట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జె.బాబు (25) మృతి చెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. పాపాఘ్నినగర్ వాసి బాబు కడప వైపు వస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వల్లూరు పోలీసులు సంఘటనా స్థలంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. బాబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు.

బొలెరో ఢీకొని విశ్రాంత ఉపాధ్యాయుడు....



లక్కినేని ఓబయ్య మృతదేహం

పోరుమామిళ్ల, సెప్టెంబరు 24: బొలెరో వాహనం ఢీకొనడంతో విశ్రాంత ఉపాధ్యాయు డు లక్కినేని ఓబయ్య (80) మృతి చెందాడు. కలసపాడు మండలం పుల్లారెడ్డిపల్లెకు చెందిన బొలెరోలో డ్రైవరు కిరణ్‌కుమార్ కొమరోలు నుంచి పోరుమామిళ్లకు వస్తూ ఈదుళ్లపల్లె వద్ద ఓబయ్యను ఢీకొన్నాడు. దీంతో తీవ్ర గాయాలబారిన పడిన అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుని మనవడు కిశోర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి...

చెన్నూరు, సెప్టెంబరు 24: చిన్నమాచుపల్లె హైవేపై మంగళవారం రాత్రి రోడ్డు దాటుతున్న గొరిగె రాము (47) మృతి చెందాడు. కడపలో పూల అంగడిలో పనిచేసే ఆయన రోజూ రామనపల్లె నుంచి కడపకు వెళ్లి తిరిగి వచ్చేవాడు. మంగళవారం రాత్రి కడప నుంచి ఆటోలో వచ్చి చిన్నమాచుపల్లె వద్ద రోడ్డు దాటుతుండగా కడప నుంచి మైదుకూరు వెళ్లే అంబులెన్స్ ఢీకొంది. దీంతో రాము అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజలు కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి...

ముద్దనూరు సెప్టెంబరు24: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కుచేరుపల్లి రాజా మంగళవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లి వాసి రాజా ఈనెల 17న భార్య లహరితో ఆటోలో చిలమకూరుకు వెళ్లి స్వగ్రామానికి తిరుగు ప్రయాణ మయ్యారు. పెద్దదుద్యాల వద్ద పంది అడ్డం రావడంతో ఆటో డ్రైవర్ పందిని తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన రాజాను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

న్యాయం చేయకపోతే ఉద్యమానికి శ్రీకారం

ఆశాల గ్రీవెన్స్‌లో ఆశా యూనియన్ నేతలు

కడప (మారుతీనగర్) సెప్టెంబరు 24: ఆశా కార్యకర్తల సమస్యలకు న్యాయం చేయని పక్షంలో అక్టోబ రు మొదటి వారం నుంచి ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ స్పష్టం చేసింది. ఆశా కార్యకర్తల సమస్య ల పరిష్కారం కోసం జిల్లా వ్యా ప్తంగా కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిణి, జిల్లా గౌరవాధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా గ్రీవెన్స్‌కు ఆశాల నుంచి స్పందన కరువైందన్నారు. సంబంధం లేని పనులు చేయించడం విడ్డూరంగా వుందన్నారు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రాథమిక ఆరో గ్య కేంద్రం అధికారులు అదనపు పని చేయాలని వేధింపులకు గురిచేస్తున్న తీరు బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఎఫ్ఆర్ఎస్ పెట్టడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఆశాలకు న్యాయం జరిగే లా చూడాలన్నారు. ఏఐటీయూసీ నేతలు బాదుల్లా, సుబ్బరాయుడు, మునయ్య, ఆశా యూనియన్ నాయకురాలు అమ్ములు, శోభారాణి, అనసూయ పాల్గొన్నారు.

సర్వతోముఖాభివృద్ధికి కృషి

'ఇది మంచి ప్రభు త్వం' సభలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

పోరుమామిళ్ల, సెప్టెంబరు 24: నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీడీపీనేత రితేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోరుమామిళ్ల పంచాయతీ ఆవరణలో ఎంపీడీఓ ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం'లో వారు మాట్లాడుతూ వంద రోజుల పాలనలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమ పాలన అందించారన్నారు. వంద రోజుల్లోనే పెన్షన్ పెంచారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశారని, మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లకు ఆరువేల పోస్టులను గుర్తిస్తే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 16వేల డీఎస్సీ పోస్టులపై తొలి సంతకం చేశారన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.5లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. వైసీపీ ప్రభుత్వం అవినీతి అక్రమాలు భూకబ్జాలు చేయడానికి సమయం కేటాయించిందన్నారు. నియోజకవర్గంలో భూకబ్జాలు ఎక్కువగా జరిగాయని, అన్యాక్రాంతమైన ప్రతి ఎకరాను స్వాధీనం చేసుకుని పేదలకు న్యాయం చేస్తామన్నారు. వైసీపీ హయాంలో ఆక్రమణకుల గురైన భూములు, పొలాలు, ప్రభుత్వ భూములు అన్నింటినీ రికవరీ చేస్తామన్నారు. పోరుమామిళ్ల ప్రధాన రహదారి బిల్లులు వచ్చినా కాంట్రాక్టరు తిరిగి పనులు ప్రారంభించని కారణంగా రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, తిరిగి ఆ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాంట్రాక్టరు కనబడకుండా అజ్ఞాతంలో ఉన్నాడని, ఎక్కడున్నా బయటికి తీసుకు వచ్చి పనులు పూర్తిచేయిస్తామ న్నారు. పోరుమామిళ్ల పంచాయతీ అభివృద్ధికి రూ.60లక్షలు నిధులు కేటాయించామని మరిన్ని నిధులు విడతల వారీగా చేస్తామన్నారు. వెలుగోడు ద్వారా పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలకు, తెలుగుగంగ నీరందని ప్రాంతాలకు నీరందించి రైతును ఆదుకుంటామన్నారు. బ్రహ్మంసాగర్ ద్వారా ఇప్పటికే నీరు వదిలామని, దాదాపు 200 చెరువులకు నీరందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రైతులు, ప్రజలకు సాగు, తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామన్నారు. కార్యక్రమంలో కూటమి నేత బొజ్జా రోశన్న, పోరుమామిళ్ల మేజరు పంచాయతీ సర్పంచ్ యన మల సుధాకర్, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసరు విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, టీడీపీ, జనసేన బీజేపీ కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంటాడిన మృత్యువు

లగేజి వ్యాను - పల్సర్ బైకు ఢీకొనడంతో ఒకరు మృతి - మరొకరికి తీవ్రగాయాలు

నేడు కువైత్‌కు వెళ్లాల్సి ఉండగా ప్రమాదం

పుల్లంపేట, సెప్టెంబరు 24: రెండు రోజుల్లో కువైత్‌కు వెళ్లాల్సిన గన్నేరు వెంకటేశ్వర్లు(32)ను మృత్యువు వెంటాడింది. జీవనోపాధి నిమిత్తం కువైత్‌కు వెళ్లాల్సిన ఫ్లైట్ మిస్ అయింది. కాగా మళ్లీ బుధవారం కువైత్ వెళ్లేందుకు టిక్కెట్ బుక్ చేసుకుని ఇంటికి వస్తుండగా ప్రమాదానికి గురై మృతి చెందాడు. వివరాల్లోకెళితే....

పుల్లంపేట మండలం దిగువరెడ్డిపల్లె అరుంధతీవాడకు చెందిన గన్నేరు వెంకటేశ్వర్లు అలియాస్ చంటి భార్యతో కలిసి కువైత్‌లో పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇతని ముగ్గురు పిల్లలను తన తండ్రి వద్ద వదిలి భార్యతో కలిసి కువైత్ వెళ్లాడు. భార్య అక్కడ ఉండగానే పిల్లలను చూసేందుకు నెల కిందట ఇంటికి వచ్చాడు. రెండు రోజుల కిందట కువైత్ వెళ్లేందుకు టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. ఉదయం విమానం ఎక్కాల్సి ఉండగా సాయంత్రం చెన్నైకి బయలుదేరారు. తీరా అక్కడికి వెళ్లేసరికి విమానం ఉదయమే అని తెలుసుకుని తిరిగి ఇంటికి వచ్చేశాడు. వెంటనే బుధవారం వెళ్లేందుకు టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. మంగళవారం సాయంత్రం ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లెకు చెందిన తన బంధువు శివరాంతో కలిసి పల్సర్‌బైకుపై పుల్లంపేటకు వచ్చాడు. పుల్లంపేటలో పని ముగించుకుని మోటారు బైకును వాటర్ సర్వీ సింగ్ చేయించుకుని కొద్ది దూరం వెళ్లేసరికి కడప - చెన్నై రహ దారిపై సీతారాంపేట వద్ద ఓవర్‌టేక్ చేస్తూ వచ్చిన లగేజి వ్యాను బలంగా ఢీకొంది. దీంతో పల్సర్ బైకుపై ఉన్న వెంకటేశ్వర్లు, శివరాంలు బైకు సహా ఎగిరి కంపచెట్లలో పడ్డారు. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లుకు తలపై బలమైన గాయమైంది. శివరాం కూడా తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన ఇద్దరినీ పోలీసులు రాజం పేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకటేశ్వర్లు మృతిచెందాడు. శివరాం తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటేశ్వర్లు మృతిచెందడంతో రెడ్డిపల్లె అరుంధతీవాడలో విషాదఛాయలు అలముకున్నాయి.



వెంకటేశ్వర్లు మృతదేహం

కొత్త కమిటీ సభ్యులు హాజరవాలి

రాజా ఫౌండేషన్ ట్రస్టు వివాదంపై విచారణలో ఆర్డీఓ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 24: పాత కమిటీ సభ్యులు హాజరై తమ సమస్యలను వివరించి సహకరించాలని జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు సూచించారు. రాజాఫౌండేషన్ వివాదంపై జమ్మలమడుగు ఆర్డీఓ నేతృత్వంలోని కమిటీ మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో విచారించింది. రాజాఫౌండేషన్ ట్రస్టు పాత కమిటీ ఛైర్మన్ ఎం.రాధా, సీఈఓ కవిత, తదితరులు హాజరయ్యారు. కొత్త కమిటీ నిర్వాహకులు గైర్హాజరయ్యారు. విచారణ అనంతరం విలేకరులతో ఆర్డీఓ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని, రాజాఫౌండేషన్ ట్రస్టు వివాద పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పాత కమిటీ సభ్యులు తమ వద్దనున్న ఆధారాలు ఆర్డీఓకు సమర్పించారు. కొత్త కమిటీ సభ్యులు హాజరై తమ సమస్యలను వివరించి సహకరించాలన్నారు. మైలవరం డాడీహోంలో ఉన్న బీఎడ్ కళాశాల గడువు ముగుస్తోందని, దానికి అవసరమైన డాక్యుమెంట్లు కొత్త కమిటీ నిర్వాహకుల వద్ద ఉన్నాయని, వాటిని తిరిగి ఇప్పించాలని కోరారు. డాడీహోం, పూజాస్కూల్, పూజా కిడ్స్ స్కూల్ నిర్వహణ, సిబ్బంది వేతనాలపై ఇరువర్గాలతో చర్చిస్తామన్నారు. డాడీహోంకు ప్రభుత్వం 40 ఎకరాలు కేటాయించిందని, అందువలన వివాదాస్పద సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. గైర్హాజరైన కమిటీ నిర్వాహకులతోను చర్చించి వారి అభిప్రాయం కూడా తెలుసుకుంటామని, అనంతరం కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని తెలిపారు. కమిటీ కోఆపరేటివ్ అధికారి సుభాషిని, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి, తహసీల్దారు గంగయ్య, ఎంఈఓ సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ బీటెక్ ఫలితాలు విడుదల

పులివెందుల రూరల్, సెప్టెంబరు 24: పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో బీటెక్ రెండు, మూడో సంవత్సరాల రెండో సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలు విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అరుణకాంతి, వైస్ ప్రిన్సిపాల్ జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. పరీక్ష ఫలితాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. కార్యక్రమంలో పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు తదితరులుపాల్గొన్నారు.

జిల్లాలో 20 మంది మండల సర్వేయర్ల బదిలీ

కడప(కలెక్టరేట్), సెప్టెంబరు 24: సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 20 మంది మండల సర్వేయర్లను బదిలీ చేస్తూ భూములు, కొలతల రికార్డులశాఖ రాష్ట్ర డైరెక్టర్ శ్రీకేష్ బి.లత్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. లక్ష్మీనారాయణ(ఎర్రగుంట్ల)ను చాపాడుకు, గుణశేఖర్(రాజుపాలెం)ను జమ్మలమడుగు, రామాంజనేయులు(కడప)ను పోరుమామిళ్ల, ఎం.సూర్యప్రకాష్ (కడప)ను జీఎస్ఎస్(తిరుపతి), శివారెడ్డి(వేంపల్లి)ని చక్రాయపేట, సర్వేశన్ (వల్లూరు)ను కడప, చంద్రశేఖర్(కడప)ను రాయచోటికి, శివకుమార్ (గోపవరం) కడప అర్బన్‌కు, వేణుగోపాల్(ఒంటిమిట్ట)ను కడప డీఎస్ఎల్ఓకు, లక్ష్మీప్రసన్న(జమ్మలమడుగు)ను యర్రగుంట్లకు, గంగయ్య(పెండ్లిమర్రి)ను వేంపల్లికి బదిలీ చేశారు. సుబ్బన్న(చక్రాయపేట)ను జీఎస్ఎస్ఎస్(కడప), హరిప్రసాద్(కడప జీఎస్ఎస్ఎస్)ను వల్లూరు, వెంకటలక్ష్మి (కడప)ని ప్రొద్దుటూరుకు, విజయభాస్కర్(బి. కోడూరు)రాజుపాలెంకు, హేమసుందర్‌ను (జీఎస్ఎస్ఎస్ యూనిట్-2) అనంతపురానికి, ఖాజాహుసేన్(టీజీపీ)ను జిల్లా కార్యాలయానికి, వెంకటరమణను (జీఎస్ఎస్ఎస్ యూనిట్-3) పలమనేరు (చిత్తూరు), శ్రీనివాసన్(కడప) ఖాజీపేటకు, అరుణకుమారిని జీఎస్ఎస్ఎస్ యూనిట్-1 (తిరుపతికి) బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

లైసెన్స్ లేకుండా టపాసులు అమ్మరాదు

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి (కలెక్టరేట్) సెప్టంబర్ 24: జిల్లాలో అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో అధికారులతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ అనంతరం వారు మాట్లాడుతూ.. లైసెన్సు వున్నవారు మాత్రమే టపాసులు అమ్మాలని, లైసెన్సు లేక పోతే అమ్మడం కుదరదని వారు స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అమ్ముకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లి, రాజంపేట, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నదియాదేవి, రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, అగ్నిమాపక అధికారులు, పోలీసు అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మెరుపుదాడిలో 15 మంది అరెస్ట్

రాజంపేట టౌన్, సెప్టెంబరు 24: రాజంపేట డివిజనల్ ఫారెస్ట్ పరిధిలోని సానిపాయ అటవీ ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు మెరుపుదాడులు చేసి 15 మంది స్మగ్లర్లను పట్టుకుని వారి నుంచి నాలుగు కార్లు, రంపాలు, గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం టాస్క్‌ఫోర్సు ఇన్ చార్జి ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో సుండుపల్లె నుంచి కొలిమిమిట్ట వైపు కూంబింగ్ నిర్వహిస్తుండగా నాలుగు కార్లలో దిగుతూ స్మగ్లర్లు కనిపించారు. వారిని చుట్టుముట్టగా కొందరు పారిపోగా 15 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇందులో 11 మంది తమిళనాడు రాష్ట్రం ఏలూరుకు చెందిన వారు కాగా నలుగురు అన్నమయ్య జిల్లాకు చెందిన వారు ఉన్నట్లు తెలిపారు. వారు వాడిన కార్లు, రంపాలు, గొడ్డళ్లను, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రావెల్స్ యజమానులు తమ కార్లను అద్దెకు ఇచ్చేముందు అన్ని విషయాలు విచారించి ఇవ్వాలన్నారు. స్మగ్లింగ్ లాంటి ఉపయోగించే వారికి ఇస్తే వారూ బాధ్యులవుతారని హెచ్చరించారు.

చోరీపై స్పదించని పోలీసులు

చర్యలు తీసుకోవాలని భాధితుడి పిర్యాదు

కడపక్రైం సెప్టెంబరు24: దుకాణంలోని బంగారం, నగదును చోరీ చేశారని ఫిర్యాదు చేసినా సీఐ పట్టించుకోవడంలేదని షేక్ జిలానీ బాషా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ప్రొద్దుటూరులోని శ్రీనివాస నగర్ వాసులు షేక్ జిలానీ బాషా కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం డీపీఓ గ్రీవెన్ సెల్‌లో చేసిన ఫిర్యాదుపై వివరాల్లోకెళితే... తాను 30 ఏళ్లగా ప్రొద్దుటూరులోని శేషుగారి వీధిలో బంగారు పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆగస్టు 25న స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లి తిరిగి 15 నిమిషాల్లో అంగడికి వచ్చేలోపే తన షాపులో ఉన్న 309గ్రాముల బంగారు నగలు, రూ50వేలు నగదును అపహరించారని, అనుమానితులుపై టూటౌన్ సీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయిన ఆయన పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నెలరోజుల నుంచి తిరుగుతున్నా తన పిర్యాదును స్వీకరించడంలేదని బంగారు, నగదు చోరీలో నిందితులను గుర్తించి తగు న్యాయం చేయాలంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు.

విజయవాడ బాధితులకు చెక్కు అందజేత

వల్లూరు, సెప్టెంబరు 24: వేదాస్ పాఠశాల యాజమాన్యం తమ విద్యార్థుల ద్వారా, యాజమాన్యంతో కలిపి వేదాస్ రిలీఫ్‌ఫండ్ ద్వారా విజయవాడ వరద బాధితులకు రూ.3.50 లక్షలు చెక్కును మంగళవారం కలెక్టరు లోతేటి శివశంకర్‌కు అందించినట్లు పాఠశాల వైస్ ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి తెలిపారు. వీరి వెంట పాఠశాల ప్రిన్సిపాల్ ధీరజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కమలాపురం రూరల్, సెప్టెంబరు 24: అప్పాయపల్లె, గాంధీ నగర్ వాసి ఇరుగడి చిన్నబాబు మంగళవారం ఆత్మహత్యకు యత్నించాడు. చిన్న బాబు లిక్కర్‌లో పురుగుల మందు కలిపేసుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా కడప రిమ్స్‌కు తరలించినట్లు సమాచారం.

విద్యార్థులకు క్రీడలు కూడా అవసరమే

● క్రీడాపోటీలను తనిఖీ చేసిన డీఈఓ శివప్రకాష్‌రెడ్డి ఐపీఈ భానుమూర్తిరాజు

రాయచోటిటౌన్, సెప్టెంబరు24: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గ స్థాయి జిల్లా స్కూల్ గేమ్స్ క్రీడలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలతో మానసిక స్థితి పెరుగుదల, శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి ఎంపికలకు అర్హులు కావాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్‌రెడ్డి, స్కూల్‌గేమ్స్ క్రీడల కోఆర్డినేటర్ జగదీశ్వరయ్య మాట్లాడారు.

క్రీడాపోటీలను తనిఖీ చేసిన ఐపీఈ

మాసాపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన స్కూల్ గేమ్స్ క్రీడలను మంగళవారం రాష్ట్ర వ్యాయామ విద్యా సంచాలకులు భానుమూర్తిరాజు పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా పూర్తి సౌకర్యాలను కల్పించాలని ముఖ్యంగా తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని, విద్యార్థినీ, విద్యార్థులను తీసుకువచ్చిన ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తిరిగి తల్లిదండ్రులకు అప్పజెప్పాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మెన్ ఆనంద్ బాబు, మాసాపేట వార్డు కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్, కారంశెట్టి గిరిబాబు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరాజు, అమర్‌నాథ్‌రెడ్డి, ఇతర వ్యాయామ ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వ్యాయామ విద్య సంచాలకులు భానుమూర్తిరాజు

మైనార్టీ సంక్షేమ పథకాల పునరుద్ధరణపై హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ మైనార్టీ నాయకులు

బద్వేలు రూరల్, సెప్టెంబరు 24 : టీడీపీ ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరించడం హర్షదాయకమని టీడీపీ ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎంబాషా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహబూబ్‌బాషా, తెలుగుయువత కడప పార్లమెంటు ఉపాధ్యక్షుడు జహంగీర్‌బాషా అన్నారు. మైనార్టీ సంక్షేమ పథకాలు తిరిగి పునరుద్ధరించడంపై స్థానిక సిద్దవటం రోడ్డులోని పెద్దమసీదు వద్ద మైనార్టీపట్టణ అధ్యక్షుడు ఎస్ఎంబాషా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సిమెంటు షరీఫ్, సిరాజుద్దీన్, మస్తాన్, మౌలాలి, ఖాదర్‌వల్లి, రసూల్, అలంగీర్, సత్తార్, ఎస్ఎంఆర్ ఖాజా, సద్దాం పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం

ఎర్రగుంట్ల, సెప్టెంబరు 24: తాగునీటి సమస్యలకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఎర్రగుంట్ల నగరపంచాయతీ సర్వసభ్య సమావేశం చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి పెన్నానది నుంచి వచ్చే స్కీంను బాగుచేయించేందుకు రూ.కోటి ఖర్చుచేసేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డులోని సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామక్రిష్ణయ్య, తహసీల్దార్ శోభన్‌బాబు, డిస్కం ఏఈ ప్రయదర్శన్‌రెడ్డి, ఏఈ సురేష్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

రేపు కొండాపురంలో దివ్యాంగుల శిబిరం

కొండాపురం, సెప్టెంబరు 24: మండలంలోని దివ్యాంగులకు జిల్లా దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో గురువారం శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగప్రసాద్ తెలిపారు. స్థానిక జడ్పీహైస్కూల్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు శిబిరాన్ని నిర్వహిస్తారన్నారు. దివ్యాంగులు తమ ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్ ఫొటోలతో ఉదయం 8 గంటలకే శిబిరానికి చేరుకోవాలన్నారు. ఈ శిబిరానికి హాజరైన దివ్యాంగులను పరీక్షించి వారికి అవసరమైన కృత్రిమ కాళ్లు, చేతులు, ట్రైసైకిళ్లు తగిన పరికరాలను నమోదు చేసుకుంటారన్నారు. రెండు నెలల తర్వాత అందజేస్తారన్నారు. ఇప్పటికే సచివాలయాల ద్వారా మండలంలో 109 మంది దివ్యాంగులు నమోదు చేసుకున్నారని ఎంపీడీవో తెలిపారు.

మినీ గోకులం షెడ్లకు దరఖాస్తుల పరిశీలన

ఎర్రగుంట్ల, సెప్టెంబరు 24: మినీ గోకులం షెడ్లకు సంబంధించిన దరఖాస్తులు త్వరలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని పశుసంవర్ధక శాఖ డీడీ వెంకటరామిరెడ్డి తెలిపారు. మంగళవారం చిలమకూరులోని పశువైద్యశాలను ఆయన సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. స్టాకును పరిశీలించారు. జమ్మలమడుగు డివిజన్‌లోని మొత్తం 12మండలాలకు ఈ స్కీం కింద దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు.

వరదబాధితులకు రూ.లక్ష విరాళం

ఎర్రగుంట్ల, సెప్టెంబరు 24: ఎర్రగుంట్ల ట్రాక్టర్స్ ఓనర్స్ ఆధ్వర్యంలో వరదబాధితులకు రూ.లక్ష విరాళాన్ని మంగళవారం ఎర్రగుంట్లలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్స్ సోమిరెడ్డి, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేరు రైతుది.. యంత్రం నేతది

- వైసీపీ నేతల ఇళ్లలోనే సబ్సిడీతో అందించిన ట్రాక్టర్లు
- వైసీపీ నేతలకు భరోసాగా మారిన రైతు భరోసా కేంద్రాలు





జమ్మలమడుగు మోరగుడి రైతు భరోసా కేంద్రం-1 తాళం వేసి ఉన్న దృశ్యం, గోపవరంలో తాళాలు వేసి ఉన్న రైతు భరోసా కేంద్రం, ప్రొద్దుటూరు దొరసాపల్లెలో వైసీపీ నాయకుడు ఇంటివద్ద వున్న ట్రాక్టరు

బద్వేలు/జమ్మలమడుగు/ప్రొద్దుటూరు, సెప్టెంబరు 24: రైతుకు సహాయం చేయడం , యాంత్రీకరణ ద్వారా వ్యవసాయాన్ని సులభతరం చేసి ఉత్పత్తిని పెంచడం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో వైఎస్సార్ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పిన గత ప్రభుత్వం మాటలు ఆచరణలో మాత్రం కనిపించలేదు. రైతుల గ్రూపులకు దక్కాల్సిన ఈ పరికరాలు వైసీపీ నేతల ఇళ్ల వద్ద కనిపిస్తున్నాయి. ట్రాక్టర్‌లు, గొర్లు, స్ప్రేయర్లు ఇలా రైతులకు ఉపయోగపడే యంత్రాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ , 10 శాతం గ్రూపు నిధులతో ఈ పథకాన్ని అమలు చేసినా ఆ యంత్రాలు మాత్రం వైసీపీ అనుచరులు, నేతల ఇళ్ల వద్ద కనిపించడం చూస్తే రైతు భరోసా కేంద్రాల ద్వారా వీటి ప్రయోజనం చేకూరలేదని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. వైఎస్సార్ యాంత్రీకరణ పథకం ద్వారా వైసీపీ నేతలు, అనుచరులు, బంధువులే సభ్యులుగా సంఘాన్ని ఏర్పాటు చేసి ఈ పథకం ద్వారా పొందిన ట్రాక్టర్లు, యంత్రాలు, రైతు భరోసా కేంద్రాలలో ఉంచకుండా వారి ఇళ్ల వద్ద ఉంచుకున్న తీరు బద్వేలు ప్రాంతంలో అనేక చోట్ల కనిపించింది. నియోజకవర్గంలో పక్కదారి పట్టిన వైఎస్సార్ యాంత్రీకరణ పరిశీలిస్తే... బి.కోడూరు మండలంలో 9 గ్రామ పంచాయతీలకు గాను ట్రాక్టర్లు మంజూరయ్యాయి. అయితే ఇవి వైసీపీ నాయకుల ఇళ్లలో ఉంచుకుని వారి సొంత పనులకు ఉపయోగించుకుంటూరు. ఏ పంచాయతీలో ఒక్క రైతుకూ ఉపయోగపడలేదు. కాశినాయన మండలం 11 రైతు భరోసా కేంద్రాలకు ట్రాక్టర్‌లు ఇతర పరికరాలు మంజూరు కాగా ఇవన్నీ వైసీపీ ఇళ్ల వద్దనే ఉన్నాయి. పోరుమామిళ్ల మండలంలో 19 రైతు భరోసా కేంద్రాలు ఉండగా 10 ట్రాక్టర్లు, ఒక డోజర్ మాత్రమే మంజూరయ్యాయి. అవి వైసీపీ నేతలు వారి బంధువుల వద్ద ఉన్నాయి. అట్లూరులో మొత్తం 7 భరోసా కేంద్రాలు ఉండగా 5 ట్రాక్టర్‌లు మంజూరయ్యాయి. అప్పటి వైసీపీ నేతలు కుమ్మక్కై వారే దక్కించుకున్నారు. గోపవరం మండలంలో 6 రైతు భరోసా కేంద్రాలు ఉండగా 5 ట్రాక్టర్లు, 10 రోటరీ పిల్లర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లు మంజూరయ్యాయి. ఇవన్నీ వైసీపీ నేతల ఆధీనంలో ఉన్నాయి. కలసపాడు మండలంలో మొత్తం 12 ట్రాక్టర్లు మంజూరయ్యాయి. ఇవి కూడా వైసీపీ నేతల వద్దే ఉన్నాయి. బద్వేలు మండలంలో మంజూరైన ట్రాక్టర్లు, ఇతర పరికరాలు వైసీపీ నేతల ఆధీనంలోనే ఉన్నాయి. రైతు ప్రయోజనం పేరిట గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ ప్రవేశపెట్టిన యంత్ర సేవా పథకంలో బద్వేలు నియోజకవర్గంలో భారీగా అక్రమాలు జరిగాయి. నాయకులతో పాటు అప్పటి అధికారులు కూడా అక్రమాలకు పాల్పడ్డారు. బద్వేలు నియోజకవర్గంలో జరిగిన యంత్ర సేవా పథకంలో అక్రమాలపై కలెక్టర్ దృష్టిసారించి విచారణ చేపడితే అక్రమాలు వెలుగుచూసే అవకాశాలు ఉన్నాయి



జమ్మలమడుగు..: రైతు భరోసా కేంద్రాల సిబ్బంది నిర్లక్ష్యం వీడాలని పలువురు రైతులు కోరుతున్నారు. జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామం రైతు భరోసా కేంద్రం-1ను 'ఆంధ్రజ్యోతి' విజిట్ చేయగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తాళం వేశారు. రైతు భరోసా కేంద్రాలు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సేవా కేంద్రాలుగా మారాయి. మండలంలో మొత్తం రైతు సేవా కేంద్రాలు 13. అందులో 4 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మిగతా తొమ్మిది ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయని ఏవో గురుభాస్కర్ తెలిపారు.

ప్రొద్దుటూరు..: గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయంలో అన్ని రకాలుగా తోడ్పాటు ను అందించాలనే లక్ష్యంతో గత వైసీపీ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. కానీ రైతు భరోసా కేంద్రాలు ఆచరణలో ఆయా గ్రామాల్లోని వైసీపీ నేతల కనుసన్నుల్లోనే వీటి నిర్వహణ సాగింది. దాదాపు 60 శాతం మంది విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు గ్రామాల్లో రైతులను కలిసి వ్యవసాయ సలహాలుఇవ్వడం లేదనే ఆరోపణలున్నాయి. అంతేకాకుండా కేవలం బయోమెట్రిక్‌లో హాజరు నమోదు చేసుకుని వెళ్ళి పోతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక గ్రామానికి అంతటికి కలిపి ట్రాక్టర్ సహా వ్యవసాయ పనిముట్లు కోసం 15 లక్షలవరకు సబ్సిడీతో కూడిన రుణం రైతులకు కమిటీలు పెట్టి అందించింది. ఇందులో కేవలం వైసీపీకి చెందిన గ్రామ నాయకులు మాత్రమే ట్రాక్టర్ సబ్సిడీతో తీసుకోని అతను మాత్రమే వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు కేవలం పంట నమోదు ఈకేవైసీ చేసుకోవడంలో తప్ప రైతులకు సలహాలు, సూచనలు ఏమీ అందించడం లేదని రైతులు వాపోతున్నారు. రైతు భరోసా కేంద్రాలు కేవలం అలంకారప్రాయంగా వుంటున్నాయని రైతులు వెల్లడిస్తున్నారు. ప్రొద్దుటూరు మండల పరిధిలో 17 రైతు భరోసా కేంద్రాలుండగా అందులో చెన్నమరాజుపల్లె ,చౌడూరు, చౌటపల్లె, ఉప్పరపల్లె, కొత్తపల్లె 3 కేంద్రాలు అద్దె భవనాల్లో సాగుతున్నాయి. మండల పరిధిలో అర్బన్‌తో సహా 17 ట్రాక్టర్లు పొందారు. దాదాపు అన్ని గ్రామాల్లో వైసీపీ నాయకుల చేతుల్లో ఈ ట్రాక్టర్లు వున్నాయి. రాజుపాళెం మండలంలో ఐదు గ్రామాలను మాత్రమే టాక్టర్లు మంజూరయ్యాయి. వైసీపీ నాయకులు మాత్రం సొంతం చేసుకుని వారి సొంత ట్రాక్టర్లలా వాడు కుంటూ ఇళ్ళ వద్దనే వుంచుకుంటున్నట్లు రైతులు వెల్లడించారు.

ప్రజలను మోసం చేసిన జగన్

పలుచోట్ల ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ







జమ్మలమడుగు, మైదుకూరు, ప్రొద్దుటూరులో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్, వరదరాజులరెడ్డి

జమ్మలమడుగు, సెప్టెంబరు 24: గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేశారని జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, విద్యుత్తు డీఈ రాజగోపాల్, సర్పంచ్ కొండయ్య, డీఈ భాస్కర్‌రెడ్డి, ఈఈ శేషగిరిరావు, స్థానిక నేతలు ధనుంజయ, బిర్రు సంతోష్, వంగల నాగేంద్రయాదవ్, గురుశేఖర్‌రెడ్డి, దలాల్ షబ్బీర్, చేనేత సొసైటీల యజమానులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మైదుకూరు రూరల్..: మైదుకూరు ప్రజలకు రుణపడి ఉంటానని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. స్థానిక కడప రోడ్డులోని క్లాత్ కాంప్లెక్స్‌లో వంద రోజుల కూటమి పాలనపై ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధి శాశ్వతంగా ఉండే ప్రణాళిక చేస్తామని తెలిపారు. తహసీల్దార్ నరేంద్ర రాజసింహ, ఎంపీడీఓ లక్ష్మీదేవి,కమిషనర్ శ్రీనివాసులరెడ్డి, నాయకులు దాసరిబాబు, బీఎస్ శ్రీనివాసులు, ఏపీ రవీంద్ర,ఆకుల క్రిష్ణయ్య,ధనపాల జగన్,మాచనూరు సుబ్బరాయుడు,ఎంఈవో పద్మలత, పాలమాబు శశిధర్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు..: ప్రజలు కోరుకున్న మంచి పాలనను అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 38,39,40,41 వవార్డులకు సంబంధించి సూపర్ బజార్ నాలుగు రోడ్ల కూడలిలో మంచి ప్రభుత్వంపై బహిరంగ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య , మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, కమిషనర్ రఘునాథరెడ్డి, కౌన్సిలర్ రావుల కొలను అరుణ, బోగా వీరయ్య సోమా బాలయ్య, గంజికుంట అంజనేయులు పాల్గొన్నారు.

చాపాడు..: ముఖ్యమంత్రి చంద్రబాబుపాలన బేషుగ్గా ఉందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. మడూరు గ్రామంలో మంగళవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పిచ్చపాటి మునిశేఖర్‌రెడ్డి, నాయకులు లోకేశ్వర్‌రెడ్డి, బయపురెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మిల్లు శ్రీనివాసులు, ఇంకా పలువురు అధికారులు పాల్గొన్నారు.

అట్లూరు..: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అట్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి తెలిపారు. కుంభగిరి సచివాలయంలో ఎంఈవో విలియంరాజు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో చేసిన అభివృద్ధి వివరించారు. అనంతరం ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయం సురేశ్‌బాబు, అధికారి ఏవో బాబు, మండల టీడీపీ నాయకులు రెడ్డప్పరెడ్డి , రాజగోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం..: మండలంలోని అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించడం జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని టి.సొదరివారిపల్లె, గొడ్లవీడు పంచాయతీల్లో మంగళవారం మనమంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీవో వెంగమునిరెడ్డి, సర్పంచ్ చెన్నక్రిష్ణారెడ్డి, బసిరెడ్డి జయరామిరెడ్డి, భాస్కర్, శివయాదవ్, వెల్లటూరు సాంబశివారెడ్డి, మస్తాన్, శ్రీను, మేకల సుధాకర్ పాల్గొన్నారు.

కాశినాయన..: రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతాయని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, యువనేత రితీష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వందరోజుల పాలనపై నర్సాపురంలో సర్పంచ్ చిన్నఖాజావలి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డుకు, జడ్పీఉన్నతపాఠశాలలో వంటగదికి భూమిపూజ చేశారు.ఈకార్యక్రమంలో తహసీల్దారు బాలనరసింహులు, ఎండీవో మైథిలి,ఎంఈవో నిర్మల,ఈవోపీఆర్డీ ముజఫర్ రహీం, పంచాయతీ సెక్రటరీ రామక్రిష్ణారెడ్డి,టీడీపీ నాయకులు రవీంద్రారెడ్డి,పోలిరెడ్డి,క్రిష్ణారెడ్డి, కరుణాకర్, నాగరాజు,బీజేపీ నాయకుడు ఓబన్న,పోరుమామిళ్ళ సర్పంచ్ ఎనమల సుధాకర్,నర్శిరెడ్డి,నరసింహులు, ఈశ్వర్‌రెడ్డి, హుస్సేన్,మురళి, రంతు తదిర నాయకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే టీడీపీ ధ్యేయం

మైలవరం..: నవ్యాంధ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే టీడీపీ కూటమి ప్రభుత్వ పాలన ధ్యేయమని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బెస్తవేముల పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగరాజారావు, ఎంపీడీవో శంషాద్‌భాను, తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్డీ రామచంద్రారెడ్డి, డీటీ రూపేష్, మండల అధికారులు, సర్పంచ్ సరస్వతి, మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, కొండయ్య, సూర్యపెద్దిరాజు, శివ, నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేట..: ప్రతి చెరువును తెలుగుగంగ నీటితో నింపుతామని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కూనవారిపల్లె, రావులపల్లె, పత్తూరు పంచాయతీల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పత్తూరు పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శారదమ్మ, మండల అధికారులు, టీడీపీ నాయకులు పిచ్చినాయుడు, పుల్లయ్యనాయుడు, రామానాయుడు, ఉపసర్పంచ్ రమణ, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, జానకీరాముడు, గంగినాయుడు, జెండాల మాబాష, సుబ్బయ్య, ఎంపీటీసీ చంద్రభాస్కర్‌రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, పొట్టిరాముడు, ప్రతాప్‌రెడ్డి, హరినాథరెడ్డి, కదిరుల్లా, బుచ్చిరెడ్డి, వాకమల్ల వెంకటరామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఇండ్ల సుబ్బారెడ్డి, హబీబ్, వెంకటేష్, రవి, రాము, గౌస్, చిన్న, క్రిష్ణారెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోపవరం..: గోపవరం మండల పరిధిలో హరిజనవాడలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నాపరాయిపై పన్ను తగ్గించాలి

ఎర్రగుంట్ల, సెప్టెంబరు 24: నాపరాయి పరిశ్రమపై ప్రభుత్వం ప్రైవేటు కాంట్రాక్టర్ ద్వారా అమలు చేస్తున్న కన్సల్టేషన్ పన్నును తగ్గించాలని ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. మంగళవారం నాపరాయి పరిశ్రమ యజమానులు ఎమ్మెల్యే ఆదిని కలిసి తమ సమస్యను విరించారు. ఈ మేరకు ఆయన మంత్రితో ఫోన్‌లో మాట్లాడారు.

మద్యం షాపును తొలగించాలి

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 24: ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా మైదుకూరు రోడ్డు నుంచి శ్రీనివాసనగర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న మద్యం షాపును తొలగించాలని శ్రీనివాసనగర్ ప్రాంత ప్రజలు మంగళవారం సాయంత్రం మద్యం షాపు వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌బాష, అన్నవరం బాష, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

పోరుమామిళ్ల, సెప్టెంబరు 24 :కొండుగారిపల్లె సమీపంలో ఉన్న బండినరవ నందీశ్వర దేవాలయ సముదాయం అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ భూమిరెడ్డిరాంగోపాల్‌రెడ్డి, టీడీపీ యువనేత రితీష్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి బండినరవ దేవాలయ సముదాయం వద్ద సమావేశం నిర్వహించారు. బీజేపీ నేత బొజ్జ రోశన్న, వివేకానంద చైతన్యసమితి అధ్యక్షుడు కల్లూరి రామక్రిష్ణారెడ్డి, పంగా గుర్విరెడ్డి, నాయకులు కొండా రామక్రిష్ణారెడ్డి, సీతా వెంకటసుబ్బయ్య, నగరి భైరవ ప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు తొలగింపు

గోపవరం, సెప్టెంబరు 24 : మండల పరిధిలోని సిద్ధమ్మతల్లి హౌసింగ్ లేఅవుట్ పరిధిలోని ఎకరాన్నర స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించిన విషయం మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి దృష్టికి వెళ్లింది. వెంటనే అక్రమ కట్టడాలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆయన ఆదేశించారు. కమిషనరు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారు లు అక్రమ కట్టడాలు ఎక్స్‌కవేటర్‌తో తొలగించారు. కార్యక్రమంలో డీపీవో చంద్రమోహన్, టీపీడీవో నరసయ్య, టౌన్‌ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

జాబ్ మేళా

బద్వేలు టౌన్, సెప్టెంబర్ 24: పట్టణంలోని ఎస్‌బీవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం టీడీపీ యువనేత రితేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాబ్‌మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, రితేష్‌రెడ్డి జాబ్ మేళాకు జిల్లా వ్యాప్తంగా అనేకమంది యువతి, యువకులు ,నిరుద్యోగులు హాజరయ్యారన్నారు. ఈ జాబ్ మేళాలో కళాశాల డీన్ రామలక్ష్మీరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి, దొరస్వామి నాయక్, ఈశ్వరయ్య, మహేష్, హరిహరనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ముద్దనూరు.. రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ముద్దనూరు సెప్టెంబరు24:రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, లాభ సాటి వ్యవసాయం కోసం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏడీఏ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. మండల పరిధి మాదన్నగారిపల్లెలో పొలం పిలుస్తోంది లో భాగంగా మంగళవారం పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణారెడ్డి, ఆర్ఎస్‌కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కొండాపురం..: రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలని ఏవో ఏవీ రామాంజులరెడ్డి తెలిపారు. మండలంలోని కె.సుగుమంచిపల్లె, జోగాపురం గ్రామాలలో పొలంబడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల..: గాలికుంటు వ్యాధితో బాధపడుతున్న పశువుల దూడలకు తప్పనిసరిగా బూస్టర్ డోస్ వేయాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు బి.ఇన్నయ్య తెలిపారు. ఎర్రగుంట్ల శ్రీరామాలయంలో ఏవో శ్రీకాంత్‌రెడ్డితో కలిసి రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ సహాయకురాలు రేణుక, సునీల్ పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: పొలం పిలుస్తోంది కార్యక్రమ పోస్టర్లను ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం పోరుమామిళ్ల పంచాయతీ కార్యాలయ ఆవరణలో వ్యవసాయశాఖ నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది వాల్‌పోస్టర్లనువారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసరు విజయకుమార్, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో వర ప్రసాదరావు, బీజేపీ నేతబొజ్జ రోశన్న, సర్పంచ్ యనమల సుధాకర్, ఏడీఏ మురళీధర్‌రెడ్డి, ఏవో వరహరికుమార్ పాల్గొన్నారు.

కలసపాడు..: మండలంలోని ఎగువ తంబళ్లపల్లె, దిగువ తంబళ్లపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మునికుమారి పాల్గొన్నారు.

జమ్మలమడుగు..: జమ్మలమడుగు మండలంలోని దేవగుడిలో జిల్లా వ్యవసాయశాఖ, జమ్మలమడుగు వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తోందికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప వ్యవసాయ శాఖ సేద్య విభాగం కేవీఆర్ ఊటుకూరు శాస్త్రవేత్త సాయిమహేశ్వరి, వ్యవసాయాధికారులు రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సురేష్‌రెడ్డి, ఏవో గురుభాస్కర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అట్లూరు..: వరిలో రైతులు యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలని ఏవో రామక్రిష్ణ తెలిపారు. మంగళవారం పాతూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతుల తో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా అసిస్టెంటు రామ్మోహన్, రైతులు పాల్గొన్నారు.

చాపాడు..: మండలంలోని చెంచుపల్లె గ్రామం వద్ద మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వీరయ్య పాల్గొన్నారు. ఏడీఏ క్రిష్ణమూర్తి వరి పంట సాగును గురించి ఎమ్మెల్యేకు వివరించారు.

కాశినాయన..: రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందాలని ఉద్యాన అధికారి శ్రీనివాసులరెడ్డి, ఏవో జయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఉప్పలూరు గ్రామంలో పొలంపిలుస్తుంది నిర్వహించారు. నర్సాపురం ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, బద్వేల్ టీడీపీ సమన్వయకర్త రితీష్‌రెడ్డి గోడపత్రాలను విడుదలచేశారు.ఈకార్యక్రమంలో ఎంఏఏవో మహేష్, వీఏఏ వరకుమార్,వెటర్నరీఅసిస్టెంట్ నాగార్జున్‌రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.